కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ బుధవారం 5 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 307 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ పోరాటం

2

గ్రూప్1ఫలితాలకు తొలగిన అడ్డంకి

ఫలితాలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను కొట్టివేసిన సుప్రీం కోర్టు

2

ప్రజల సొమ్మును... ప్రజలకే అందిస్తాం

వికసిత్ భారత్ బీజేపీ దృఢసంకల్పం

తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు

కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు

రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్) రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్య తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, ..మిగతా 2లో

దేశానికి దిక్సూచిగా....

కుల గణన

పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం

- కులగణన వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ
- రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేయాలి
- అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదు
- బీసీలకు పథకాల్లో లబ్ది చేకూర్చాలన్నదే లక్ష్యం
- కులగణనలో పాల్గొనని కేసీఆర్: డీకే అరుణ
- భూమి వివరాలు ఇవ్వాల్సి వస్తుందన్న నిబంధనతో సమాచారం ఇవ్వలేదు
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఫిబ్రవరి 4(నిఘా న్యూస్) బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ..మిగతా 2లో

కులగణన, వర్గీకరణకు... కేబినేట్ ఆమోదం

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు రొటీన్ ప్రాసెస్

రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయలేదు

దేశ చరిత్రలో ఈరోజు శుభదినం

అన్ని రాష్ట్రాలలో కుల గణన చేయాలనే డిమాండ్ పెరుగుతుంది

2014 జనాభా లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలి

కేటినేట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

హైదరాబాద్ ఫిబ్రవరి 4(నిఘా న్యూస్) తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ..మిగతా 2లో

ఏ కులం జనాభా ఎంతో.... ప్రభుత్వం వెల్లడించాలి

కులగణన సర్వేల లెక్కల్లో పొంతన లేదు

జనాభాను తక్కువ చేసి చూపారన్న విపక్షాలు

సర్వే తీర్మానంతో సరిపోదన్న బీఆర్ఎస్, బీజేపీ

సమగ్రత లేదన్న శ్రీనివాసయాదవ్, పాయల శంకర్

హైదరాబాద్ ఫిబ్రవరి 4(నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేపై వాడివేడి చర్చ జరిగింది. కులగణన సర్వే నివేదికలో పొందుపర్చిన అంశాలపై భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కులగణన సర్వేపై కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని భారాస నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 'గత 15 ఏళ్లలో బీసీ జనాభా అంతగా పెరగలేదని, ఎస్సీ, ముస్లింల జనాభా తగ్గినట్లు సర్వే నివేదిక చెబుతోంది. జీహెచ్ఎంసీలో 30 శాతం కూడా సర్వేలో పాల్గొనలేదు. అంతేకాకుండా చాలామంది వివరాలు ..మిగతా 2లో

ప్రభుత్వానికి ఎంత మాత్రం వ్యతిరేకం కాదు

ఓ మంత్రి వద్ద ఫైలు క్లియరెన్స్ కోసమే అనిరుద్ రెడ్డి సమావేశం

నేను పైరవీలు చేశానని ఆరోపణల పై చర్చకు సవాల్

హైదరాబాద్ ఫిబ్రవరి 4(నిఘా న్యూస్) అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే.. హైదరాబాద్ శివారులోని ఓ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం వార్తలు వస్తున్నాయి. ఓ మంత్రి వ్యవహార శైలిపై వీరు గుర్రుగా ఉన్నారని.. పనుల కోసం కలిసి ఒత్తిడి చేద్దామని భేటీలో చర్చించినట్లు గత రెండు, మూడ్రోజులుగా ప్రచారం జరుగుతోంది. శనివారం సాయంత్రం జరిగిన మంత్రుల భేటీలో ఈ వ్యవహారంపై చర్చ జరగ్గా.. గట్టిగానే వ్యవహరిద్దామని ..మిగతా 2లో

కులగణనలో పాల్గొనని బీఆర్ఎస్ నేతలు

భూముల వివరాలు ఇవ్వాల్సి వస్తుందని బాయ్‌కాట్

అసెంబ్లీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

2

బీసీల జనాభా తగ్గించి చూపారు

కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాలి

మండలిలో బీఆర్ఎస్ నేతలు కవిత, చారి డిమాండ్

హైదరాబాద్ ఫిబ్రవరి 4(నిఘా న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఉభయ సభల్లో కులగణన , ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరిగింది. ఈ చర్చలో శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, శాసనమండలి ప్రతిపక్ష నేత ..మిగతా 2లో

అరసవల్లిలో స్వామి నిజరూప దర్శనం

సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న కేంద్రమంత్రి, గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు

2

మా ఇంట్లో కేసీఆర్ ఫొటోనే ఉంది

రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు

పోలీసులు, హైడ్రా కూల్చివేతలతో రాజీ పడబోను

అవసరమైతే జైలుకు పోవడానికి సిద్ధం

మరోసారి మండిపడ్డ దానం నాగేందర్

2

ప్రజల సొమ్మును... ప్రజలకే అందిస్తాం

మొదటి పేజీ తరువాయి...

వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండిరగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజీవ్రాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజీవ్రాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

ప్రభుత్వానికి ఎంత మాత్రం వ్యతిరేకం కాదు

మొదటి పేజీ తరువాయి...

సీఎం, కొందరు మంత్రులు పేర్కొన్నట్లు తెలిసింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు సమావేశమైన మాట నిజమేనని స్పష్టం చేసారు. కానీ తాము రహస్యంగా భేటీ కాలేదని చెప్పారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు కలిసి మాట్లాడుకోవద్దా? అని ప్రశ్నించారు. తాను ఏ ఫైల్ కూడా రెవెన్యూ మంత్రి దగ్గర పెట్టలేదన్నారు. సీఎం రేవంత్, దీపాదాస్ మున్షీని కలిశాక పూర్తి వివరాలు చెబుతానని అన్నారు. ఎమ్మెల్యేలు భేటీ అయిన మాట నిజమే. నేను ఏ ఫైల్‌ను రెవెన్యూ మంత్రి దగ్గర పెట్టలేదు. అసలు అది ఏ ఫైల్ అనేది ఎంపీ మల్లు రవి గారు చెప్పాలి. మేమేం రహస్యంగా సమావేశం కాలేదు. అధిష్టానికి చెప్పాల్సింది చాలానే ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిశాక అన్ని విషయాలు మాట్లాడుతా.. అన్ని వివరాలు చెబుతా. నా క్యారెక్టర్‌ను తప్పుగా చూపిస్తే ఊరుకునేదే లేదు. ఎవరి చరిత్ర ఏంటో అందరికీ తెలిసిందే. అన్ని ఆధారాలతో పెద్దలతో మాట్లాడుతా' అని అనిరుధ్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ వార్తలపై ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. తాము ఏ రహస్య సమావేశంలోనూ పాల్గొనలేదని వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెల్లడించారు. ఉద్దేశపూర్వకంగా కొందరు కావాలనే ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై పరువు నష్టం దావా వేయనున్నట్లు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి ఈ అంశంపై ఫిర్యాదు చేస్తానన్నారు.

కులగణనలో పాల్గొనని బిఆర్ఎస్ నేతలు

భూముల వివరాలు ఇవ్వాల్సి వస్తుందని బాయ్‌కాట్

అసెంబ్లీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్) కులగణన, ఎస్సీ వర్గీకవరణపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక కులగణన సర్వేలో అనేక మంది ప్రముఖులు పాల్గొనలేదని అసెంబ్లీలో తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం ఇంటింటి సర్వే చేస్తే కొందరు ప్రముఖులు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొనని వారు ఎవరెవరో పేర్లతో సహా సభ ముందు పెట్టారు సీఎం. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. ఇదే విషయంపై పలువురిని అడిగితే 'నువ్వు ఇచ్చిన సర్వేలో ఐదో పేజీలో భూమి వివరాలు అడిగాం. ఒక్క దెబ్బకు ఎవరూ సమాచారం ఇవ్వలేదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు కోట్ల 54 లక్షల మంది సర్వేలో పాల్గొంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులంతా వివరాలు ఇచ్చారని తెలిపారు. కానీ భూముల వివరాలు అడిగినందుకే కొందరు సర్వేలో పాల్గొనకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత ముఖ్యమైన చర్చలో తప్పుడు నివేదికలు తీసుకువచ్చి రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. మేము చెప్పిన ప్రకారం 15 శాతం ఓసీలు ఉంటే, ఓసీలు 21శాతం అంటూ తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం అని.. మేం చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా 56 శాతంగా ఉందన్నారు. సర్వేపై అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాయల్ శంకర్ అపోహలు సృష్టించేలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు.

కులగణన, వర్గీకరణకు కేబినేట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా క్యాబినేట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు. భవిషత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీద ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

ఏ కులం జనాభా ఎంతో ప్రభుత్వం వెల్లడించాలి

మొదటి పేజీ తరువాయి...

చెప్పలేదు. కేవలం సర్వే చేయించి, తీర్మానం చేస్తే సరిపోదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలి. ఏ కులం జనాభా ఎంతో ప్రభుత్వం వెల్లడిరచాలి. సర్వేలో 56 అంశాలు ప్రస్తావించారు. అందుకే చాలా మంది వివరాలు చెప్పలేదు. ఫార్మాట్ మార్చి మరోసారి సర్వే చేయించాలి. సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని తలసాని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఓట్లు పొందేందుకే బీసీ నినాదం అందుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు, రాష్ట్ర జనాభా సంఖ్యకు పొంతన లేదన్నారు. 'ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు అని తెలుస్తోంది. కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లుగా తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే బీసీలకు అన్యాయం జరుగుతోంది. జనాభా ప్రకారం బీసీలకు సగం సీట్లు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతున్నాయి. గెలుపు అవకాశాలు లేని స్థానాలకు బీసీలను పరిమితం చేస్తున్నారు. కులసంఘాల భవనాలకు స్థలం కేటాయింపులోనూ బీసీలకు అన్యాయం జరుగుతోంది. హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో బీసీ సంఘాల భవనాలకు స్థలం కేటాయిస్తున్నారు. అగ్రవర్ణాల వారి కులసంఘాల భవనాలకు మాత్రం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కేటాయించారు. బలహీనవర్గాల విషయంలో కేవలం తీర్మానాలు చేసి వదిలేస్తున్నారు. ఈ సర్వేలో హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని కొత్త పదాలు సృష్టించారు. కోర్టుల్లో కేసులు వేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపును జాప్యం చేయాలని చూస్తున్నారు. కోర్టుల పేరు చెప్పి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల పెంపును పక్కకు పెడుతోంది' అని ఆరోపించారు.

బీసీల జనాభా తగ్గించి చూపారు

మొదటి పేజీ తరువాయి...

సిరికొండ మధుసూదనాచారి మాట్లాడారు. మధుసూదనాచారి మాట్లాడుతూ కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందని, తమకు ఈ విషయంలో తగిన అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన చెప్పిన ప్రకారం, ఈ డేటా వివరాలు ఇప్పటివరకు అందరికీ అందుబాటులో లేవని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ ప్రభుత్వం కొంత కాలయాపన చేశిందని విమర్శించారు. అటు, కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత కులగణన జరగిందని ఆయన వెల్లడిరచారు. కులగణనపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని, కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వేను కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు, దానికి విదేశాల్లోని తెలంగాణవారు కూడా పాల్గొన్నారని కవిత గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు చేసిన సర్వేలో బీసీ జనాభా 20 లక్షల మేర తగ్గినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ డేటాను బయట పెట్టే అంశాన్ని ఆశించామని, కానీ అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ ఈ డేటాతో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఉద్దేశించింది అనే ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏమీ ప్రకటించలేదని ఆమె వ్యాఖ్యానించారు. కవిత, బీసీలకు హామీలను పటిష్టంగా అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పినట్లు కులగణనలో ఓసీల జనాభా పెరిగిందని, మిగతా కులాల జనాభా ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా, కులగణనపై కొనసాగుతున్న చర్చలు, ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇంకా స్పష్టతకు రాలేదు. అయితే,ఈ క్రమంలోనే తెలంగాణ శాసనమండలిని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిరవధిక వాయిదా వేశారు.

దేశానికి దిక్సూచిగా కుల గణన

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లికొడామైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ బలహీనవర్గాలకు ఏద్నైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం. జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

అరసవల్లిలో స్వామి నిజరూప దర్శనం

సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నా కేంద్రమంత్రి, గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు

శ్రీకాకుళం ఫిబ్రవరి 4(నిఘా న్యూస్) రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గ రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు. కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటి రాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలను తిలకించెందుకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలలో వేచి వుండే భక్తులు ఇబ్బందులు పడకుండా తిరు వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. గ్యాలరీల్లో నిరంతరాయంగా భక్తులకు అన్నపానీయాల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు, వాహనసేవలను తిలకించేందుకు తిరుమాడ వీధులకు వెలుపల అధికారులు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

గ్రూప్1ఫలితాలకు తొలగిన అడ్డంకి

ఫలితాలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను కొట్టివేసిన సుప్రీం కోర్టు

హైదరాబాద్ ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడిరచింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్ లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భ

శ్రీకాళహస్తి పట్టణంలో గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న వ్యాపారులకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో ఏ ఐ టి యు సి సహకారంతో వ్యాపారస్తులకు అనుకూలంగా స్థలాలను కేటాయింపులు ఎమ్మెల్యేతో చర్చించి అండగా ఉంటామని తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి గురవయ్య మాజీ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ చెంచయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

-శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్):

మోడీ వైపు ప్రపంచం చూపు

ప్రధాని నేతృత్వంలో

ప్రతి ఇంటికి న్యాయం జరుగుతుంది

లోక్ సభలో ఎంపీ శబరి ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదములు తెలిపేందుకు లోక్ సభలో తనకు అవకాశం కల్పించిన లోక్ సభ స్పీకర్ కు మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలో భారత్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ప్రపంచమంతా భారత్ అభివృద్ధి వైపు చూస్తూ గమనిస్తున్నాయని, దేశ ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేకూరుతుందని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుధీర్ఘ ప్రసంగం చేశారు.

విద్యార్థుల సామూహిక సూర్య నమస్కారములు

క్రెడో పాఠశాలలో ఘనంగా రథసప్తమి వేడుకలు

కర్నూలు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ.తాండ్రపాడులోని క్రెడో పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె.నాగరాజు వివిధ రకాల యోగాసనాలను విద్యార్థులతో ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ యోగాసనాల సాధన వలన శరీరానికి అవసరమైన శక్తితో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీలతో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం మహిళ ఆరోగ్య క్లినిక్

శ్రీరామ్ నగర్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశ్రిత

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని శ్రీరామ్ నగర్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశ్రిత వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం పరిధిలోని శ్రీరామ్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళ ఆరోగ్య క్లినిక్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా ఆరోగ్య క్లినిక్ కు సందర్శించిన మహిళలకు ఆరోగ్యాన్ని పరీక్షించి, అవసరమైన వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని వివరించారు. మంగళవారం నిర్వహించిన ఆరోగ్య క్లినిక్ కు 30 మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు. అందులో కొందరికి అవసరం మేరకు మాత్రలు, ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కొందరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. మరి కొందరికి మెరుగైన వైద్యం నిమిత్తం నగర ఆసుపత్రికి తరలించడం జరిగిందని వివరించారు. అందరికీ ఆరోగ్య నియమావళిపై అవగాహన కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా ఆరోగ్య క్లినిక్ కు మహిళలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఘనంగా శ్రీసూర్యదేవుని రథోత్సవం

దేవేరులతో గ్రామోత్సవం

కాంతివంతంగా ప్రకాశించిన సూర్య దేవుడు

పెదపూడి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): లోక కళ్యాణార్థం భగవంతుడు అవతరించిన అవతారాలలో సకల ప్రాణికోటి ప్రత్యక్షదైవంగా కొలుచుకునే శ్రీసూర్యనారాయణమూర్తి వారి రథసప్తమి, జయంతి ఉత్సవము, రథోత్సవములు కనుల పండువగా నిర్వహించబడ్డాయి. పెదపూడి మండలం గొల్లలమామిడాడలొ యావత్ భారతదేశంలోనే శ్రీవైష్ణవ సాంప్రదాయరీత్య పూజలు అందుకుంటున్న శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించబడ్డాయి. సూర్యదేవుని జన్మధిన ఉత్సవాలతో పాటు రథోత్సవాన్ని కూడా భక్తులు గోవింద నామస్మరణల మధ్య కనుల విందుగా జరగగా రాష్ట్రమంత్రి సుభాష్, ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు, మాజీ ఎంఎల్ఎ డా.సత్తి సూర్య నారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మీ దంపతులు, ఎక్సైజ్ శాఖ కమిషనర్ వి.రేణుక, ఉత్సవకమిటి నేతలు, జనసేన నేతలు మర్రెడ్డి శ్రీనివాస రావు,రావాడ నాగు, మాజీ జెడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి,తమలంపూడి శివరామారెడ్డి, ద్వారంపూడి ద్వారంపూడి వెంకట రెడ్డి(చింతపండు), మాజీ ఎంపిపి జుత్తుక సూర్యకుమారి కృష్ణ, ఆలయ ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి, ఆలయ ఈఓ పాటి సత్యనారాయణలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత వైభవంగా రథోత్సవం జరిపించారు. తొలుత తెల్లవారుజామున సూర్యదేవుని మేలుకొలుపు సేవతో ప్రారంభమై సప్తనదీ జలాభిషేకములు, పంచామృతాభిషేకములు, అవుపాల అభిషేకములు జరిపించారు. రథసప్తమి సందర్భంగా ఆవుపేడ పిడకలపై రాగి పాత్రలొ ఆవుపాలు, బెల్లం, బియ్యంతో చేసిన పాయసాన్ని స్వామికి నైవేధ్యంగా సమర్పించి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. వేదపఠనం, ఆధిత్యహృదయం, అరుణం, సౌరం పారాయణాల మధ్య శ్రీస్వామి వార్కి నవకలస స్థాపన, నూతన వస్త్రాది పుష్పాలంకరణ అనంతరం విశేషార్చనలు జరిపించబడ్డాయి. నృత్యగీతాది మంగళ వాయిధ్యాలతో స్వామి వారి రథోత్సవం జరిగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపారాధనలు, అమృతకుండి ప్రసాద వినియోగం జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి వెంకటనరసింహా చార్యులు మాట్లాడుతూ సూర్యజయంతి, రథసప్తమి రోజున రాగి పాత్రలో పాయశం వండి దేవునికి నైవేధ్యం పెట్టి దానిని ప్రసాదంగా స్వీకరిస్తే సమస్త రోగములనుండి బయటపడి సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని, పిల్లలు లేని దంపతులు దీనిని తింటే పిల్లలు పుడతారని, పెండ్లి కాని వారు సేవిస్తే వివాహప్రాప్తి సిద్ధిస్తుందని వివరించారు. రథసప్తమి రోజున స్వామివారిని వేల సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఉత్సవాలలో అన్నదానాన్ని అనపర్తికి చెందిన తేతలి రాధా దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి, కార్యనిర్వహణాధికారి పాటి సత్యనారాయణల ఆధ్వర్యంలో నిర్వహించారు.

కుల గణనలో బిసిల సంఖ్యను తగ్గించి చూపడం దారుణం

మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం

అధ్యక్షులు కేశవరం ఆంజనేయులు

మల్లాపూర్, జనవరి 4 (నిఘా న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని, బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవరం ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52 శాతంగా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25శాతంగా చూపించడం ఏంటని ఓసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటని ప్రశ్నించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లు గా ఉంటే, సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు. 2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ 13.5శాతం, గత లెక్కల ప్రకారం బీసీ జనాభా సుమారు కోటి 84 లక్షలు, తెలంగాణ యావరేజ్ గ్రోత్ రేటు 13 శాతం, ఆ లెక్కన సుమారుగా 36 లక్షల జనాభా పెరిగి రెండు కోట్ల 20 లక్షల బీసీ కుటుంబాల లెక్కలు రావాలి, కానీ కావాలని తప్పుడు లెక్కలు చూపించి బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించారన్నారు. సర్వేలో పాల్గొని జనాభా 10 లక్షలుగా చూపించారని అలాగే విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలు తీయలేదని అన్నారు. గతంలో ఓబీసీ జనాభా 10 శాతం అని చెబుతుండగా, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79శాతంగా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15 శాతంకు పెరిగితే, బీసీల జనాభా శాతం మాత్రం పెరగకుండా ఎలా ఉంటుందని అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి, వారి రాజకీయ హక్కులను, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

గోసంరక్షణ చేపట్టిన భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల

రథసప్తమి సందర్భంగావేలాది మంది భక్తులకు ప్రసాదం, మజ్జిగ మంచినీళ్లు పంపిణీ

జగ్గంపేట, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): సేవరత్న అవార్డు గ్రహీత,భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా పెద్దాపురం పాండవుల మెట్టపై వెలసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయం కొండ కింద నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పులిహోర మంచినీళ్లు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గోమాత ప్రాముఖ్యత తెలియజేస్తూ గోవును భారతీయుల జాతీయ సంపద అని గోమాతను మనం అందరం కాపాడుకోవాలి. కేంద్ర ప్రభుత్వం తక్షణమే గోమాతరం జాతీయ జంతువుగా పరిగణిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం గోవుని రాష్ట్ర జంతువుగా ప్రకటిస్తూ గో సంరక్షణకు రైతులకు గోశాలలకు కనీస వేతనం కల్పించాలి, తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లాల వారీగా గోశాలు ఏర్పాటు చేసి గోశాలల నుంచి వచ్చిన స్వచ్ఛమైన ఆవు నేతితో శ్రీవారికి లడ్డు ప్రసాదం నైవేద్యంగా సమర్పించాలని టీటీడీ పాలక మండలిని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ సభ్యులు 200 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద వితరణలో పులిహోర ప్రసాదం మజ్జిగ వాటర్ ప్యాకెట్ గుడికి వచ్చిన భక్తులకు బాటసారులకు పంపిణీ చేశామని తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు చేయక పోతే ఉద్యమం తప్పదు

తూర్పు గోదావరి జిల్లా వై సి పి ప్రచార విభాగం అధ్యక్షులు అడబాల చినబాబు

కోరుకొండ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): రాజానగరం నియోజకవర్గంలో నిలిచిపోయిన ధాన్యం కొనుగోలు వెంటనే పునః ప్రారంభించాలని లేకుంటే రైతుల తరుపున ఉద్యమిస్తామని జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు అడబాల చినబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణం నుండి రైతులు ఇబ్బంది పడుతున్నారని, అన్నదాత సుఖీభవ ఇస్తానని రైతులని మోసంచేసి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం కనీసం పండించిన ధాన్యం కూడా కొనలేని స్థితిలో ఉన్నదని ఆయన విమర్శించారు. పండించిన ధాన్యాన్ని రైతులు ఎక్కడ దాచిపెట్టాలో కూడా తెలియని స్థితిలో ఉన్నారని ఆయన చెప్పారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక నిర్వీర్యం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని, జగన్ ప్రభుత్వంలో నిర్మాణ మైన భవనాలకు పేర్లు మార్చడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఆయన విమర్శలు గుప్పించారు. నియోజకవర్గంలో ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చెయ్యకపోతే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

కామ్రేడ్ మగ్దూం మొహియుద్దీన్ జయంతి వేడుకలు

నిజాంపేట్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, మహాకవి, ప్రముఖ కార్మిక నాయకుడు, ఉర్దూ కవి, హైదరాబాదు సంస్థానంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకడైన మగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ లోని మెదక్ జిల్లా ఆందోలో 1908, ఫిబ్రవరి 4 న జన్మించాడని ఆయన పూర్తి పేరు అబూ సయీద్ మహ్మద్ మఖ్దూమ్ మొహియొద్దీన్ ఖాద్రి అని అన్నారు. వారు ప్రాథమిక విద్య హైదరాబాదులోని ధర్మవంత హైస్కూల్లోను, మెట్రిక్యులేషను సంగారెడ్డిలో, పీజీ, ఉన్నత విద్యా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో అభ్యసించారని అన్నారు.ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా అన్ని వర్గాలకు సమన్యాయం కోసం నిలిచి ఉద్యమం చేయడం జరిగిందని, అందులో భాగంగా ఉపాధ్యాయ వర్గాన్ని చైతన్య పరుస్తూ కొంత మంది ఉపాధ్యాయులను కూడగట్టి స్టేట్ టీచర్స్ యూనియన్ హైదరాబాద్ పేరుతో ఉపాధ్యాయ సంఘం స్థాపించి ఉపాధ్యాయ హక్కులకై పోరాటం చేసిన పోరాట యోధుడని, ప్రజల మద్దతుతో ఎమ్మెల్సీగా గెలుపొంది విలువైన సేవలు అందించారని జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్ అలీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ విద్యారంగం బలోపేతానికి పర్యవేక్షణ పోస్టులైన డిప్యూటీ డిఈఓ,ఎంఈఓ, డైట్ లెక్చరర్స్ లకు రెగ్యులర్ ప్రతిపాదికన పదోన్నతులు కల్పించాలని కోరారు.రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, సంగారెడ్డి మండల అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, నిజాంపేట మండల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం బిఆర్ఎస్ కార్యదర్శిగా సామ మహేందర్ రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీగా కందుకూరు మండలానికి చెందిన సామ మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితా రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని సామ మహేందర్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సబితా రెడ్డి తన మీద నమ్మకంతో సెక్రెటరీ పదవిని ఇచ్చారన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

డిగ్రీ విద్యార్థులకు క్యాన్సర్ అవగాహన సదస్సు

చోడవరం, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మంగళవారం కళాశాలలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ వి.సత్యవతి పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్యాన్సర్ గురించి అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి

సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు జి.అనూహ్య రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యురాలు పి.అనూహ్య రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ మేరకు మంగళవారం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో లంకాల దీపక్ రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ బాధ్యతను అదృష్టంగా భావించి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఈ సందర్భంగా దీపక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. అనూహ్యా రెడ్డి మాట్లాడుతూ దీపక్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనుహ్య రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

మరుగుజ్జు ప్రవీణ్ కు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత

వైరా, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామం నివాసి మరుగుజ్జు పూర్ణకంటి ప్రవీణ్ కు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన పూర్ణకంటి ప్రవీణ్ పూర్తి అంగవైకల్యంతో పుట్టడం వలన ఏ పని చేసుకోలేని స్థితిలో ఉన్నాడు. ప్రవీణ్ తండ్రి చనిపోయాడు, తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి దయనీయ స్థితిలో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మార్పు స్వచ్ఛంద సంస్థను సంప్రదించగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత పూర్ణకంటి ప్రవిణ్ ఇంటికి వెళ్ళి నగదు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపగంటి రాంబాబు, పూర్ణకంటి పద్మ, పూర్ణకంటి కావ్య, పూర్ణకంటి లోకేష్, మంద కౌసల్య, పాపగంటి వాసు, బల్లేపోగు ధనలక్ష్మి, గుజ్జా పూర్ణ, చర్చి ఫాదర్ పూర్ణకంటి ఏసు దాసు తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): శ్రీకాళహస్తి కోకో కోలా ప్లాంట్ నందు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కా శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ కోకో కోలా కు సంబంధించిన వాహనాలు నడిపే డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించాలని, ఇప్పుడు కోకో కోల వద్ద ఆరు వరసల రహదారి వచ్చినందున వాహనాలు చాలా వేగంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి పరిస్థితుల్లోనూ రోడ్డును ఒకవైపు నుంచి ఇంకోవైపుకి దాటడానికి ప్రయత్నించకూడదని తెలిపారు. అలాగే వాహనాలు కంపెనీ ముందు హైవే మీదుగా పార్కింగ్ చేయరాదని, అలా చేసిన ఎడల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉత్తమ డ్రైవర్లకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. డ్రైవర్లు అందరిచే రహదారి నియమ నిబంధనలు పాటిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కోకో కోలా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెబ్బేరు ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

పెబ్బేరు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): పెబ్బేరు మండల కేంద్రంలోని పీజెపి క్యాంపు ప్రాంగణంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పెబ్బేరు మండల ఇంచార్జీ మంద నరసింహ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో పెబ్బేరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎద్దుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా గుడిసె వేణు, ఉపాధ్యక్షులుగా గంధం శివకుమార్, ప్రచార కార్యదర్శిగా గంధం అరుణ్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఎద్దుల వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి పదవి ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తా అన్నారు. మాదిగ సోదరుల కష్టనష్టాల్లో పాల్గొని వారికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలపల్లి మన్నెం,మొగులన్న, పెద్దింటి సంజీవ్ కుమార్, ఎద్దుల రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం

దేవాలయ నిర్మాణానికి ఐదు గుంటల స్థలం 20 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరం బండలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. గుడి నిర్మాణం కోసం తన తండ్రి గూడెం సత్యరెడ్డి జ్ఞాపకార్థం ఐదు గుంటల సొంత స్థలం అందజేయడంతో పాటు, 20 లక్షల రూపాయల సొంత నిధులు అందజేసినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని తెలిపారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాల సంఘాల నేతల ముందస్తు అరెస్ట్

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం పిలుపు మేరకు ఉప్పల్ మాల సంఘాల నేతలను ముందస్తు అరెస్టు చేసి ఉప్పల్ పిఎస్ కు తరలించడం జరిగింది. అరెస్టు చేసిన వారిలో ఉప్పల్ నియోజకవర్గ మాల సంఘాల ఇంచార్జ్ మాస శేఖర్(జేఏసీ), ఉప్పల్ మాల సంఘాల కో కన్వీనర్ బింగి శ్రీనివాస్, చిల్కానగర్ మాల సంఘం గౌరవ అధ్యక్షులు డి.పురుషోత్తం, మాల సంఘం సలహాదారుడు వడ్డేపల్లి వెంకటేష్, తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదికకు చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో వర్గీకరణ బిల్లు పెట్టించి ఆమోదింప చేసుకోవాలని హితవు చేశారు.

బీజేపీ ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలి

కష్ట జీవులకు వ్యతిరేక బడ్జెట్

సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత

ఘట్ కేసర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): బీజేపీ సర్కార్ బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. సబితా అన్నారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజి గూడ రాజీవ్ గృహకల్పలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్లె కార్డులతో నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సీపీఎంమండల ఆమె మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని ఆమె విమర్శించారు. రైతులకు, కార్మికులకు, పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ పూర్తిగా వ్యతిరేకంగా ఉందన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించారన్నారు. ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి, ప్రయివేటీకరణకు పెద్దపీట వేయాలని కేంద్రం చూస్తోందన్నారు. బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డీఐలు తీసుకురావాలని బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి రూ.47వేల కోట్ల వాటాలను ఉపసంహరించుకున్నారని, బీమా రంగాన్ని 100 శాతం ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. రైతులకు, ఆహార రంగాలకు ఇచ్చే సబ్సిడీలో సైతం కోత పెట్టారని, బీమారంగాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందన్నారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కేంద్రా ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు చేసిందేమీలేదని ఆమె విమర్శించారు. రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తేలేని అసమర్థులు ఇక్కడినుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలు తక్షణమే నిధులు తెస్తారా లేక రాజీనామ చేస్తారా ఆలోచించుకోవాల్సిన అవసరముందని ఆమె ప్రశ్నించారు. కార్మిక, రైతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు. తెలంగాణలో ఉన్న వనరులను, ఖనిజ సంపదను కేంద్రానికి అప్పజేప్పాలని ఇక్కడున్న బీజేపీ ఎంపీలు చూస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేవలం 40శాతం మందికి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ బడాకార్పొరేట్ సంస్థలను కాపాడే విధంగా ఉందన్నారు. ఈ దేశ సామాన్యులను ఏ మాత్రం పరిగణలోకి

తీసుకోలేదన్నారు. అ బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్‌కు పూర్తిగా నిధులను తగ్గించారన్నారు. అంతేకాకుండా మౌలిక అంశాలు విద్యా, వైద్యం, తాగునీరు, రోడ్లుతోపాటు తదితర అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించిన నిధుల కోత విధించారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం అనే హామీలను ఇచ్చారని, ఆ విభజన హామీల గురించి ఒక్క హామీ ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. ఆదిలాబాద్‌కు సంబంధించిన సీసీఎస్ ఫ్యాక్టరీ ఏమైందన్నారు. బయ్యారం ఉక్కఫ్యాక్టరీ, రైల్వేకోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం, విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్రబడ్జెట్‌లో మన వాటా మనం సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ నుంచి ఎంపికైన 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణకు ద్రోహం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చల్లగొండ అరుణ, జి.నాగమణి, కే అలివేల పార్వతమ్మ భారతమ్మ, జోష్ణ, మమత, మహాలక్ష్మి, సంతోష, ప్రమీల, సరళ, నవనీత, సునీత,రాణి తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా కులగణన సర్వే

- బీసీలకు అడగడుగునా అన్యాయమే
- రాజకీయ, విద్య, ఉద్యోగాలలో బీసీలకు అన్యాయం చేసే కుట్ర
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి

ముస్తాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా చేసిన బీసీ కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని బీసీలు నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ 2011 గణాంకాల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా 14 ఏళ్ల తర్వాత చేపట్టిన ఈ సర్వేలో 3.54 కోట్లుగా చూపించారు. కేవలం 4 లక్షలు జనాభా పెరిగినట్లు చూపించడం హాస్యాస్పదమని 2014లో కేసీఆర్ సర్కారు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 46.25 శాతాన్ని తగ్గించి చూపించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10 శాతం కాపాడుకునే కుట్రలో భాగంగా ఈ సర్వే రిపోర్ట్ బయట పెట్టారు. 2014లో 7 శాతం లోపు ఉన్న ఓసి జనాభాను ఈనాడు 15.79 శాతానికి రేవంత్ రెడ్డి సర్కారు పెంచి చూపించారు. ఈ సర్వే తప్పుల తడకగా ఉందని చెప్పడానికి, ప్రభుత్వ డొల్లతనానికి నిదర్శనంగా కనబడుతుందన్నారు. బీసీలను అడగడుగునా అణగదొక్కే కుట్రలో భాగంగా ఈ సర్వే రిపోర్ట్ తయారుచేసి బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తూ బీసీల జనాభాను తక్కువ చూపిస్తూ బీసీ రిజర్వేషన్ గందరగోళాన్ని సృష్టించే విధంగా చేస్తున్న ప్రయత్నాన్ని, కుట్రను జాతీయ బీసీ సంక్షేమ సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఈ సర్వేలో పొరపాటు చేశామని తమ తప్పును ఒప్పుకొని ఒక హై లెవెల్ కమిటీ వేసి బీసీలకు అన్యాయం జరగకుండా చూడాలని, లేని పక్షంలో ఈ సర్వే ద్వారా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రామీణ స్థాయి నుంచి గడపగడపకు తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి బీసీలంతా సిద్ధమవుతామని రేవంత్ రెడ్డి సర్కార్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గీస బిక్షపతి, సుద్దాల దేవయ్య, సుద్దాల స్వామి, రాంప్రసాద్, పూస దేవరాజు, నర్సింలు, శ్రీనివాస్, నీరటి శంకర్, రాజేష్, దరిపెల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ

గోకవరం, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ఫార్మసిస్టుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రధానమంత్రి కౌసల్య యోజన కార్యక్రమంలో లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రాంగణంలో శిక్షణా తరగతులను ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జ్యోతి నవీన్ మాట్లాడుతూ ఫార్మసీ ఒక గౌరవప్రదమైన రంగమని వీరి వల్ల దేశానికి ఎంతో ఉపయోగం కలుగుతుందని నేటి ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందని ముఖ్యంగా ఆహారపు అలవాటులో మార్పు రావడం వల్ల త్వరితగతిన జబ్బులు పడుతున్నారని వీరికి సరైన మందులు ఇవ్వడంలో ఫార్మసిస్టుల పాత్ర ప్రధానంగా ఉంటుందని తెలియజేశారు. నేడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైందని యాంత్రికమైన జీవన విధానానికి అలవాటు పడటం వల్ల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని తెలియజేశారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ తరగతుల ఆమోదం పొందిన ఏకైక కాలేజ్ ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ ఈ తరగతిలో వరుసగా నాలుగు రోజులు జరుగుతాయని, తరువాత వీరికి చివరి రోజు ఆన్లైన్ పరీక్ష ఉంటదని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రసాద్ రెడ్డి ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో మొదటి స్కిల్ డెవలప్మెంట్ తరగతులు నేడు ప్రారంభం చాలా ఆనంద దాయకమ న్నారు. నైపుణ్యాలను పెంపొందించాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు పెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ నైపుణ్యం తరగతులను చక్కగా అభ్యసించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరొక అతిథి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబు మాట్లాడుతూ ఇటువంటి నైపుణ్య తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వీటివల్ల ప్రజల ఆరోగ్య సమస్యలను త్వరితగతిన తీర్చగలరని ఇటువంటి శిక్షణా తరగతులు ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో జరగడం అభినందనీయమని యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం సౌత్ జోనల్ క్లస్టర్ హెడ్ అమరేంద్ర బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇటువంటి తరగతులు జరుగుతున్నాయని ఆమోదం పొందిన అతి తక్కువ కాలేజీల్లో ఆదర్శ కాలేజ్ అని ఎటువంటి సూచనలను ఇవ్వడానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. కామరాజుపేట సర్పంచ్ వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదర్శ డైరెక్టర్ ఏ సంతోష్ మాట్లాడుతూ మన కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వల్ల ఫార్మసిస్టుల నైపుణ్యం ఎంతో పెరుగుతుందని ఇటువంటి తరగతులు మరెన్నో ఆదర్శలో జరుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, తెలుగుదేశం సభ్యులు ఈలేటి బాబి అడబాల వెంకటేశ్వరరావు, కన్నబాబు తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదర్శ స్కిల్ డెవలప్మెంట్ ఎస్పిఓసి సుజిని, ట్రైనర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల తరగతులు జరుగుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు తెలియచేశారు. స్కిల్ డెవలప్మెంట్ తరగతులకు ఆదర్శకు 40 మంది విద్యార్థులు కేటాయించడం జరిగిందని వారందరికీ ఈరోజు నుంచి తరగతులు జరుగుతున్నాయని కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల విద్యార్థులు కామేష్ పవన్, విజయ్ కుమార్, వలస రెడ్డి, సంకీర్తన, అలేఖ్య, విరాజి, సబీబా, దీప్తి, భార్గవి, దీపిక, ప్రీతి, స్వర్ణ ఆదర్శ హై స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నారాయణపేట జిల్లాలో చైల్డ్ లేబర్ ఆక్ట్ ని బలోపేతం చేయడం కోసం ఆర్డీవో సమక్షంలో జిల్లా సంక్షేమ అధికారి జయ, ఐ జె యం, ఎన్జీవోలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ పి పిఎస్ డిపార్ట్మెంట్ నుండి తిరుపతయ్య, కవిత, ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-నారాయణపేట, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్):

గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన

నారాయణపేట, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): దామరగిద్ద మండల కేంద్రంలో కాస్గుర్తి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా విద్యార్థినీలను వేధిస్తే షి టీమ్ నెంబర్ 87126 70398 %ఖ్రీశ్రీ% చేసి ధైర్యంగా తెలపాలని చెప్పారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి నుండి స్కూల్ కి వచ్చే పై సమయంలో ఎవరైనా వేధించిన, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో ఎమ్మార్పీఎస్ నేతల సమావేశం

ముస్తాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఫిబ్రవరి 7వ తేదిన పిలుపుమేరకు ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ సాధించడం కోసం చలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కొండాపూర్ గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చావు డప్పులా లేక వర్గీకరణ సాధింపు డప్పులా తేల్చుకోడానికి హైదరాబాద్ మహానగరం వేదిక కానుందని, మాదిగలంతా పెద్ద ఎత్తున డప్పుల మోత మోగించి మన సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు.ప్రతి ఇంటి నుండి మాదిగలంతా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ కమిటీ సభ్యులు మాదిగ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భరత్ నగర్ లో రేణుక ఎల్లమ్మ కళ్యాణం

ఉప్పల్, జనవరి 4 (నిఘా న్యూస్): ఉప్పల్ న్యూ భరత్ నగర్ లో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మంగళవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేశాయి

- బిజెపి మాట ఇస్తే తప్పదు
- గ్రాడ్యూయేట్ ఎం ఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించండి
- బిజెపి జిల్లా అధ్యక్షులు గోదవరి రెడ్డి

సంగారెడ్డి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వం మారిందని ప్రజ సమస్యల పరిష్కరించటంలో పూర్తిగా వైఫల్యయం చెందిందని బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి రెడ్డి అన్నారు. మంగళవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా సదాశిపెటలో పలు డిగ్రీ కాలేజీల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎం ఎల్ సి అభ్యర్థి అంజి రెడ్డి నిస్వార్థ సామాజిక సేవకుడని ఎంతో నిరుద్యోగులకు తన ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఉద్యోగాలు కల్పించి ఆదుకున్నారని పేర్కొన్నారు. తన విద్యా చదువు పూర్తిగా ప్రభుత్వ పాఠశాలలో జరిగిందని, అధికార ప్రభుత్వలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాకున్న తన ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సదుపాయాలు కల్పించారాని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా మెదక్ నిజామాబాద్ కరీంనగర్ జిల్లా పట్టభద్రులు అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని తెలిపారు. రాష్ట్రంలో అడ్డగోలు హామీలు ఇచ్చి నేరవేర్చడం లేదని అన్నారు. గతంలో 10 ఏండ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున మోసం చేసిందని తెలిపారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థి రఘునంధన్ రావును భారీ మెజార్టీతో గెలియించారని, అదే స్థాయిలో గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డినీ గెలిపించాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా గ్రాడ్యుయేట్స్ తమ మద్దతు తెలుపు తున్నారని, నిస్వార్థ సేవకుడు అంజిరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు కోవూరి సంగమేశ్వర్,రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్ పండే మాణిక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ ను పరిశీలించిన అధికారులు

నిజాంపేట్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా మంగళవారం నిజాంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఇందులో నోడల్ ఆఫీసర్ ఆర్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సోమేశ్వరరావు, నిజాంపేట మండలం తాసిల్దార్ నాగజ్యోతి, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ లోని సదుపాయాలు వసతులను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.ప్రవీణ్ కుమార్ నిజాంపేట్ మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆర్ ఐ, ఉపాధ్యాయులు శ్రీనివాస రాథోడ్ జాన్సన్, శ్రీకాంత్ పండరి పాల్గొన్నారు. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్ లో వ్యక్తి హత్య..?

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు

తాండూరు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): బషీరాబాద్ మండల పరిధిలో ఓ వ్యక్తి శవమై కనిపించిన సంఘటన చోటుచేసుకుంది. బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గ గ్రామం గేటు దగ్గర శామప్ప శవమై కనిపించడంతో, గ్రామస్తులు బషీరాబాద్ ఎస్సై.పి.శంకర్ కు తెలిపారు. దీంతో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సి.ఐ.నగేష్, ఎస్.ఐ.పి.శంకర్, సంఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవల్గా గ్రామానికి చెందిన శామప్ప (38)గా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రప్పించి సంఘటన స్థలంలో వివరాలను పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వివరించారు. పూర్తి విచారణ చేసిన అనంతరం హత్యనా, ఆత్మహత్యనా తెలపడం జరుగుతుందన్నారు. కొందరు గ్రామస్తులు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు శామప్ప తలపై బండరాళ్లతో మోది హత్య చేసినట్లు తెలుస్తుందని, గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు.

శ్రీ భద్రకాళిని దర్శించుకున్న వరంగల్ బిజెపి అధ్యక్షులు

వరంగల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమింపబడిన సందర్భంగా మంగళవారం జిల్లా బిజెపి నాయకులు, అభిమానులతో కలిసి ఓరుగల్లుకు ఇలవేల్పు అయినా శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఓరుగల్లు ప్రజలకి అమ్మవారి ఆశీస్సులతో, అనుగ్రహాలతో సుఖ సంతోషాలు కలగాలని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వరంగల్ జిల్లాలో కాషాయ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా, జిల్లా సీనియర్, పాత కొత్త నాయకులతో కలిసికట్టుగా పనిచేసి, వాటిని మరింత పటిష్టంగా బలపరుస్తానని అన్నారు.

ఇంటింటికి బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప

కొడంగల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలలో భాగంగా ఇంటింటికి పర్యటించి, బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని అంగడి రాయిచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రుద్రారం గ్రామానికి పర్యటించి, ఇంటింటికి సందర్శించి,బోధకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు రక్త నమూనాలను సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా జన సమూహం ఉన్నచోట రక్త నమూనాలను సేకరించడం జరిగిందని అన్నారు. బోధకాలు వ్యాధి సంక్రమించకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు ఎండి రఫీ, ఆరోగ్య సహాయకులు మధుసూదన్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గుండ్ల పోచంపల్లిలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

మేడ్చల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్యులకు, రైతులకు విద్యారంగనికి పెద్దపీట వేసారని అమరం మోహన్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు లాభం చేకూరేలా, నెలసరి జీతాలు పొందే ఉద్యోగులకు వార్షిక ఆదాయం 12 లక్షలవరకు రూపాయి పన్ను కట్టే అవసరం లేకుండా,రైతులు లబ్దిపొంది తద్వార దేశం ఆర్థిక రంగంలో దూసుకుపోతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి భాజపా నాయకులు మండల రవి, జైతువాలా కిషన్, బండారి సురేష్, ముక్కిడిగల మహేష్, జైతువాల కృష్ణ, చెంచాల సురేష్ ముదిరాజ్, పిడుగుల నాగరాజ్ మహిళా నాయకురాలు బట్టికాడి నవనీత యువమోర్చ నాయకులు బట్టికాడి విక్రమ్, సుంకు నవీన్, మలిగే శ్రీకాంత్, ఉషిగారి నరేందర్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బిబిసికి వారబంధి లేకుండా నీటని విడుదల చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

బోనకల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): బిబిసి కాలువకు వారబంధి లేకుండా నీటిని విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని ఐదు మైనర్ కాలువలను సిపిఐ బృందంతో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. వారబంధితో బిబిసి కాలువ నుండి ఆళ్లపాడు, నారాయణపురం, కలకోట,ముష్టికుంట్ల, చిరునోముల మైనర్ కాలువల చివరి భూములలో సాగు చేస్తున్న మొక్కజోన్న పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. మొక్కజోన్న వంట కంకి సమయంలో నీరు అందకపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వారబంధిలో నీరు విడుదల చేసి, నిలిపివేసి సరికి కనీసం మైనరాకాలువలోకి నీరు రానీ పరిస్థితి నెలకొనందని అన్నారు.గత పంట పత్తిసాగు సమయంలో నీరు అందక పూత, కాయ తగ్గి రైతులకు నష్టంవాటిల్లిందని అన్నారు. మైనర్ కాలువ సమీపంలో ఎక్కువశాతం కౌలురైతులే ఉన్నారని, కౌలు, పెట్టుబడి, ఎరువులు, పురుగుమందుల ధరల పెరిగి ఇప్పటికే అప్పులో ఉన్నారని అన్నారు. పంటలు ఎండితే కౌలు రైతులకు ఆత్మహత్య శరణ్యమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నీరు అందక రైతులు నష్టపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో వచ్చి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, కాంగ్రెస్ నాయకులు పారా వెంకటమోహన్రావు, షేక్ దస్తగిరి,టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, రైతులు కాలసాని నాగేశ్వరరావు,పారా శ్రీనివాసరావు, పారా నారాయణరావు,మరీదు రామారావు, అల్లిక శ్రీనివాసరావు, మరీదు ఉపేంద్ర,గాలి రాము తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్ధారణ పరీక్షల సంఖ్య పెంచాలి

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ

వికారాబాద్, ఫిబ్రవరి 14 (నిఘా న్యూస్): జిల్లా పరిధిలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా మలేరియా నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన సబ్ యూనిట్ అధికారులతో, ల్యాబ్ టెక్నీషియన్ లతో, ఆరోగ్య సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ పరీక్షలతోనే వ్యాధులను త్వరితగతిన అరికట్టవచ్చునని గుర్తు చేశారు. మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత తరుణంలో కొడంగల్, దౌల్తాబాద్, తాండూరు, వికారాబాద్, నవాబ్ పేట్, మండలాలలో బోధకాలు వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలలో భాగంగా రాత్రి సర్వే నిర్వహించడం జరుగుతుంది కనుక పకడ్బందీగా రాత్రి సర్వే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ ప్రవీణ్, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి.శ్రీనివాసులు, సహాయక మలేరియా అధికారి కే.సత్యం, సబ్ యూనిట్ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్య సహాయకులు తదితరులు ఉన్నారు.

మొదటి దశలో గుర్తిస్తే క్యాన్సర్ ను అరికట్టవచ్చు

- ఐదు వందలతో మేమోగ్రామ్, ప్యాప్స్ మేర్ పరీక్షలు
- చవాన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా ఉదయ్ చవాన్

బాలాపూర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): మొదటి దశలోనే క్యాన్సర్ ను గుర్తించి చికిత్స తీసుకొంటే క్యాన్సర్ బారిన పడిన వాటిని రక్షించవచ్చునని బాలాపూర్ క్రాస్ రోడ్స్ లోని చవాన్ మల్టిస్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మెన్ డా వినయ్ చవాన్ తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా చవాన్ ఆస్పత్రిలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో క్యాన్సర్ పై అవగాహన కల్పించాలని, క్యాన్సర్ ను గుర్తించే ప్రాథమిక దశ లక్షణాలు, క్యాన్సర్ ఎన్ని రకాలు, ఎలా గుర్తించాలో ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. క్యాన్సర్ లో సుమారు రెండు వందల రకాల వ్యాధులు ఉంటాయని, వాటిలో ముఖ్యంగా ఎక్కువగా బీపీ, మధుమేహం వ్యాధుల లాగా రొమ్ము క్యాన్సర్ కూడా స్త్రీలలో సాధారణంగా వస్తుందని అన్నారు. క్యాన్సర్ గ్రస్థులు ఎటువంటి అపోహలను నమ్మకుండా, క్వాలిఫైడ్ డాక్టర్లతో చికిత్స తీసుకుంటే దాని దశలను బట్టి సరైన మందులు, సర్జరీలు చేసి మూడవ స్టేజీలో ఉన్నా, ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. చవాన్ ఆస్పత్రిలో తొలిదశలోనే చేసుకొనే మామోగ్రాం, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారించే ప్యాప్స్ మేర్ వంటి పరీక్షలు క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కేవలం ఐదు వందలకే నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడం అపోహలు అపోహలను తొలగించడం ప్రభుత్వాల బాధ్యత అని ఈ ప్రాణాంతక వ్యాధికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాశ్చాత్య దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో క్యాన్సర్ తక్కువగానే ఉన్నా ప్రజలలో అవగాహనా లోపంతో చివరి స్టేజీ లో చికిత్సకు రావడంతో డెత్ రేట్ ఎక్కువగా ఉందని అన్నారు. తాను ఈ క్యాన్సర్ పై గత 15 సంవత్సరాల నుండి పరిశోధనలు, చికిత్సలు చేస్తున్నామని తన సర్వీస్ లో ఇప్పటి వరకు సుమారు వెయ్యి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేశానని, చవాన్ ఆస్పత్రిలోనే రెండు వందల మందికి చికిత్స చేశామని అన్నారు. తమ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సకు కావలసిన అన్ని సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ప్రజలు క్యాన్సర్ అంటే భయం, చికిత్సకు అయ్యే ఖర్చు, తొలి దశలో అనుభవంలేని వారితో చికిత్స చేయించుకోవడంతో మరణాలు ఎక్కువ సంభవిస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా వినయ్ చవాన్, డా గాయత్రి చవాన్, డా భాగ్యలక్ష్మి పాల్గొని వారి అనుభవాలు తెలుపుతూ క్యాన్సర్ ను రూపుమాపే దిశగా ప్రభుత్వాలు గట్టి చర్యలు చేపట్టాలని అన్నారు.

గంట రవికుమార్ ను సన్మానించిన బిజెపి నేతలు



వరంగల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గంట రవికుమార్ రెండవసారి ఎన్నికైన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిల్లా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం గంట రవికుమార్ నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, పటిష్టంగా బలోపేతం చేస్తామని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ కమలం జెండా గెలిచే విధంగా కష్టపడి పని చేస్తామని జిల్లా అధ్యక్షులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారికి దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి ఖిలా వరంగల్ మండల కౌన్సిల్ మెంబర్ ఎల్లబోయిన చెంద్రమోహన్ నాయకులు కర్నె రవీందర్ బక్కి రంజిత్ కర్నె వాసుదేవ్ అరె కార్తీక్ గోపి జనార్దన్ బోయిని రాజు మునుపటి రాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

మేడ్చల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం జనరంజక బడ్జెట్ 2025 ప్రవేశ పెట్టిన శుభ సందర్భంగా మోదీ చిత్ర పటానికి మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, మేడ్చల్ మండల బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ మహిళలకు,విద్యార్థులకు,రైతులకు,మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ చేయూతనిచ్చే విధంగా ఉన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్,లవంగ శ్రీకాంత్, జకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగం అర్జున్,హేమలత రెడ్డి, థాత్రిక లక్ష్మణ్ వంజరి,మైసరి రాజు వంజరి,సర్వేశ్వర రెడ్డి, చెర్వుకోమ్ము శ్రీనివాస్ గౌడ్,మహేష్ బిఎంఎస్ దశరథ్ గౌలికర్, మహిళా మోర్చ నాయకురాలు తోట అనిత,పుష్ప మల్లారెడ్డి, సకరబోయిన వెంకటేష్, నర్సింగ్,పురుషోత్తం,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు మనో ధైర్యమే మందు: నటి గౌతమి

వరంగల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): మనోధైర్యంతో ఏదైనా జయించొచ్చు అని నటి గౌతమి అన్నారు. ఫిబ్రవరి 4, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పబ్లిక్ గార్డెన్స్ నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు క్యాన్సర్ వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటి గౌతమి, వరంగల్ ఎంపీ కడియం కావ్య. మన దేశ భవిషత్తు యువత చేతుల్లో ఉంది, కాన్సర్ ను మనో ధైర్యంతో ఎదుర్కోవాలన్నారు.

అంబర్ పేటలో కార్పొరేటర్ విస్తృత పర్యటన

అంబర్ పేట్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): అంబర్ పేట్ డివిజన్ బాపు నగర్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి డ్రైనేజీ,వీధి దీపాల సమస్యలను పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సాయిబాబా మందిరం వద్ద మినీ మాక్స్ లైట్లని వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, చిమ్మి, వేణు, సంతోష్ చారి,సంబంధిత సిబ్బంది వాటర్ లైన్మెన్ శ్రీనివాస్, స్ట్రీట్ లైట్ సిబ్బంది సాయి,స్థానిక బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్రం విఫలం

- ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలి.
- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర

వలిగొండ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనదని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వలిగొండ మండలంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఆ తరువాత ,ఆ హామీల అమలును మర్చిపోవడం నీచ స్వార్థ రాజకీయాలకు తార్కాణమని వారు అన్నారు.ఇటీవల కేంద్ర సహా మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని, ఉద్యోగకల్పనా రంగం ఉద్యోగాలులేని రంగంగా మారిందని వాపోయారు. మోదీ ప్రభుత్వ తొలి పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు. మోదీ ప్రభుత్వకాలంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక మంత్రి నానా తంటాలు పడ్డారని ఆరోపించారు. సమ్మిళిత అభివృద్ధి, యువత సాధికారత, ఆర్థికరంగ వృద్ధి, పచ్చదనం వృద్ధి అవకాశాలను అపారంగా వినియోగించు కోవడం, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు లాంటివి ప్రతిపాదించారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా నిరుద్యోగులకు అన్యాయం చేశారనే గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె

దించారనే అంశాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్చిపోవద్దని వారు హితవు పలికారు. నిరుద్యోగులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందే వరకు నిరుద్యోగ భృతి 3116 రూపాయల హామీని తక్షణమే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యువత నిరంతరం సమాజంలోని అంతరాలపై పోరాడాలని, శాస్త్రీయ భావజాలం వైపు ఆలోచనలు చేసేలా యువతను చైతన్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా నేడు స్వార్థ పూరిత రాజకీయాలను భూస్థాపితం చేసేందుకు యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేలా మంచివైపు చూడాలని అందుకు సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న వామపక్ష రాజకీయ పార్టీలకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సలిగంజి వీర స్వామి ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ. నయీమ్, సుద్దాల సాయి కుమార్, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేష్, మెట్టు లక్ష్మీ నారాయణ, మామిడికాయల నరేష్,సంగీ అరవింద్, కాలే మల్లేష్, బెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గోపరాజుపల్లి, దుప్పల్లి మధ్య రోడ్డు ఏర్పాటు చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

వలిగొండ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి మరియు దుప్పెల్లి గ్రామాల మధ్యన బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,గోపరాజుపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ చిత్తాపురం సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి ఎటెల్లి నరసింహ, నాయకులు కందుల బిక్షం, రుద్రపెల్లి లింగయ్య, సలిగంజి నరసింహ, భూపతి రాములు, రుద్రపెల్లి రామలింగం, కందుల మచ్చగిరి, దుపెల్లి సిపిఎం నాయకులు బాలగోని రాజు, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి యువకుడి మృతి

ముస్తాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోర్రాపూర్ గ్రామానికి చెందిన భూక్య రామ్ చరణ్ (16) అనునతుడు మంగళవారం తన స్నేహితులు బట్టు చందు, వరుణ్ కృష్ణ లతో కలిసి మోర్రాపూర్ లో గల చెరువును చూసేందుకు వెళ్లి చెరువు చూస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో మునిగి చనిపోయాడని మృతుని తండ్రి భూక్య రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని పోలీసులు తెలిపారు. మృతుడు ప్రస్తుతం సిద్దిపేట కాలేజీలో ఎం ఎల్ టి మొదటి సంవత్సరం చదువుతున్నాడు అని పోలీసులు పత్రిక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ కమిటీ కో ఆర్డినేటర్ గా కామోజీ తిరుపతయ్య

బాలాపూర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ గా కామోజీ తిరుపతయ్యను నియమిస్తున్నట్లుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ప్రకటించారు. మంగళవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మీర్పేట్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ, నూతన కమిటీకి సన్మానం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామోజీ తిరుపతయ్య మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే తన మీద నమ్మకంతో ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ గా బాధ్యత అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు, కమిటీ సభ్యులు కే రవీందర్ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, నాయకులు జిల్లా రమేష్ గౌడ్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞ స్కూల్ మొదటి వార్షికోత్సవం

విద్యతో పాటు కల్చరల్ ప్రోగ్రామ్స్ నేర్పించాలి

గన్నవరం సి ఐ శివ ప్రసాద్

గన్నవరం, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): విద్యతో పాటు కల్చరల్ ప్రోగ్రామ్స్ వంటివి ఆటలు, పాటలు మొదలైనవి నేర్పించడం వల్ల విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని గన్నవరం సిఐ. బి వి శివప్రసాద్ హితవు పలికారు. స్థానిక శ్రీ ప్రజ్ఞ స్కూల్ లో మొదటి వార్షికోత్సవ కార్యక్రమం చైర్మన్ సూరి పవన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పిల్లలకు చదువు ఒక్కటే కాదని ఆటలు, పాటలు, ఇతర వాటి పట్ల అవగాహనా కల్పించాలని సూచిస్తూ, ఆ రకంగా నేర్చుకున్న వారు ఎందరో ఉన్నారంటూ తెలియజేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి, విశ్రాంత ప్రిన్సిపాల్ సా%శీ%భశివ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం: అవగాహనే ఆయుధం

బెల్లంకొండ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): మండలంలోని చంద్రాజుపాలెం పిహెచ్సిలో డాక్టర్ అంమ్స్ ధర్ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రస్తుతం మన దేశంలో కూడా క్యాన్సర్ బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. అయితే క్యాన్సర్ రావడానికి గల కారణాలను ఇది అని వైద్యులు చెప్పలేని పరిస్థితి ఉంది. మనం తీసుకుంటున్న ఆహారం, మన జీవనశైలి విధానం,చెడు అలవాట్లు ఇలా రకరకాల కారణాలతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. అయితే క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే క్యాన్సర్ రాకుండా ముందుగా జాగ్రత్తగా ఉండడం అవసరం.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2025 థీమ్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను ఏర్పాటు చేస్తారు. 2025 సంవత్సరానికి థీమ్ 'యునైటెడ్ బై యూనిక్'. క్యాన్సర్

అనేది కేవలం చికిత్స ద్వారా గెలవాల్సిన పోరాటం కాదని, దాన్ని మూలాల నుండి తొలగించాల్సిన పోరాటం అని ప్రజలకు చెప్పడమే ఈ థీమ్ ఉద్దేశ్యం.క్యాన్సర్ లో అనేక రకాలు ఉన్నాయి.ప్రజల్లో క్యాన్సర్ లక్షణాలపై కూడా ఎలాంటి అవగాహన లేదు. ప్రపంచవ్యాప్తంగా కోటి మంది ప్రతి ఏడాది క్యాన్సర్ తో మరణిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.ఇక మనదేశం విషయానికి వస్తే ఏటా సుమారు పదకొండు లక్షల మందికి క్యాన్సర్ సోకుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్ వంటివి అధికంగా వస్తున్నాయి.క్యాన్సర్ రావడానికి వయసు పెరగడం, జన్యుపరమైన కారణాలు, రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయక పోవడం, మద్యపానం, ధూమపానం, చెడు ఆహారపు అలవాట్లు వంటివే కారణాలు. తెలియపరచి ఆశా డే సందర్భంగా ఆశలకు పి హెచ్ సి సిబ్బందికి ముఖ్య అతిథిగా డాక్టర్ అంమ్స్ ధర్ పాల్గొని వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికుమారి సి హెచ్ ఓ ఎం.ఎల్.హెచ్.పీలు ఏఎన్ఎంలు భాష సూపర్వైజర్ సత్యనారాయణ ఆప్తాల్మిక్ ఆఫీసర్, ఆశవర్కర్లు ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యానికి భద్రత

జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్

బెల్లంకొండ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): పరిసరాల పరిశుభ్రత పాటిస్తే దోమల ద్వారా వచ్చే వ్యాధులను పారద్రోల వచ్చునని పల్నాడు జిల్లా మలేరియా అధికారి బి.రవీంద్ర రత్నాకర్ అన్నారు. మంగళవారం ఆశా డే కార్యక్రమం పురస్కరించుకొని పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా సమావేశం పాల్గొని మాట్లాడారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గూర్చి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని దోమల పుట్టకుండా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించాలన్నారు. దోమలను లార్వా దశలోనే నశింప చేయాలన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పీహెచ్సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ధనుష్ మహమ్మద్ షాద్ లు మాట్లాడుతూ జీవనశైలి విధానం చెడు అలవాట్లు రకరకాల కారణాలతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు అన్నారు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను ఏర్పాటు చేస్తారని 20 25 వ సంవత్సరానికి "యునైటెడ్ బై యూనిక్" అని పేర్కొన్నారు. క్యాన్సర్ అనేది

కేవలం చికిత్స ద్వారా గెలవాల్సిన పోరాటం కాదని దాన్ని మూలాల నుండి తొలగించాల్సిన పోరాటం అని ప్రజలకు చెప్పటమే ఈ థీమ్ ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ సి హెచ్ ఓ సాంబశివరావు హెచ్ఎస్ శివుడు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని, కేంద్రం మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

- కోట్లాది మందికి ఊరట నిచ్చిన కేంద్ర బడ్జెట్
- బిజెపి సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి

కరీంనగర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రధాని మోదీ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారు గాయత్రి దేవి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టించే చారిత్రక బడ్జెట్ అని బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి దేవి అన్నారు. ముఖ్యంగా రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, కోట్లాదిమంది వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనం కలిగించే శుభవార్త చెప్పారన్నారు. క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీనుంచిమి నహాయించడంతో పాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కష్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉండేలా బడ్జెట్లో కేటాయింపులు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, బాధ్యులు జోన్ బాధ్యులు నాంపల్లి శ్రీనివాస్, గాజే రమేష్, అడిచర్ల రాజు, నాగసముద్రం ప్రవీణ్, పురం హరి, పొన్నం మొండన్న, సంతోష్, భాస్కర్, మహేష్, వంశీ, మల్లికార్జున్, కన్నంబ, సతీష్, శ్రవణ్, రవి, వెంకటేష్, విజయ్, సుమంత్, సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా అచ్చిని నరసింహ

ఘట్ కేసర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా అచ్చిని నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాల్ ఖాన్ గూడకు చెందిన అచ్చిని నరసింహ కురుమకు రాజకీయ ఊహ తెలిసిన నాటి నుంచి బిజెపిలో కొనసాగుతూ, బిజెపి పార్టీ జెండా మోస్తూ బిజెపి అభివృద్ధికై నిరంతరం కృషిచేసిన అచ్చినికి రెండోసారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా అవకాశం దక్కింది. దీంతో మున్సిపాలిటీ బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం సంతరించుకుందని మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు ననావత్ సురేష్ నాయక్ తెలిపారు. ఆయన తెలుగు పాండిత్యంపై మంచి పట్టున్న మాస్టర్. ఇంటర్మీడియట్ కళాశాల సమయం నుండి ఏబీవీపీలో చేరి ప్రభుత్వ జూనియర్ కళాశాల సికింద్రాబాద్ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏబీవీపీలో ఆరు, ఏడు సంవత్సరాలు చురుగ్గా పనిచేశారు. కళాశాల చదువు తర్వాత సొంత గ్రామం రేపల్లె ఇస్మాయిల్ ఖాన్ గూడ ఫ్రెండ్స్ యువజన సంఘం స్థాపన ప్రధాన కార్యదర్శిగా బాధ్యత తీసుకొని సంఘం భవన నిర్మాణంలో కీలక పాత్ర పోషించడం జరిగినది సుదీర్ఘ కాలం పాటు గ్రామంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులుగా చేయడంలో కృషి చేశారు గ్రామ ప్రజల వ్యక్తిగత గ్రామ సమస్యలు దేవాలయాలు నిర్వహించుటకు కృషి చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి చైర్మన్ గా రామాలయ శ్రీ పోచమ్మ తల్లి

దేవాలయం శ్రీ బీరప్ప కామరాతి స్వామి దేవాలయం నిర్మాణము చేయుటకు కృషి చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షునిగా చేశారు. 1988 సంవత్సరంలో వార్డు సభ్యునిగా ఏకగ్రీవంగా, ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1995 ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ గా ఎన్నికైనారు, 2001 లో యమనంపేట ఎంపీటీసీగా ఎన్నికై మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు.1989 నుండి 1992 వరకు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా రంగారెడ్డి జిల్లా 1992సంవత్సరం నుండి 1995 వరకు, బిజెపి ఉమ్మడి ఘట్కేసర్ మండల అధ్యక్షునిగా,బిజెపి గొర్రె కాపర్ల సెల్ జిల్లా కన్వీనర్ గా, బిజెపి ఉమ్మడి మండలము రెండోసారి అధ్యక్షునిగా, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శిగా, బిజెపి పంచాయతీ రాజ్ సెల్ జిల్లా కన్వీనర్ గా, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రెండవసారి ఎన్నికైనారు. రెండవసారి కౌన్సిల్ సభ్యునిగా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డికి మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డికి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ కు జిల్లాఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీధర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సిపిఐ నేత గరిడేపల్లి పిచ్చయ్య మృతి

పిచ్చయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు కార్యకర్త

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

మధిర, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): సిపిఐ సీనియర్ కార్యకర్త మండల పరిధి మల్లవరం గ్రామానికి చెందిన గరిడేపల్లి పిచ్చయ్య (70)మృతి చెందారు. పిచ్చయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు.పిచ్చయ్య మృతి వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుజమ్మలజితేందర్‌రెడ్డి,తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పిచ్చయ్య పార్థివ దేహాన్ని సందర్శించి మృత దేహం పై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించి పిచ్చయ్య కుమారులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, నాగేశ్వరావులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ, గరిడేపల్లి పిచ్చయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు కార్యకర్త అని, మధిర, మల్లవరం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాల్లోపాల్గొంటూ ప్రజలను పోరాటాలవైపు నడిపించారన్నారు. అయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు.సిపిఐ మదుపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు,ధర్మ తేజ, తదితరులు నివాళులర్పించారు.

ఎస్సి వర్గీకరణకు ఆమోదం అభినందనీయం

దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలి: సీపీఐ



ఖమ్మం, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ఎస్సి వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని మూడు దశాబ్దాల వర్గీకరణ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలికిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలపడంతో పాటు తదనుగుణంగా మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ మేరకు మంగళవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సి వర్గీకరణకు సిపిఐ మొదటి నుంచి మద్దతుగా నిలిచిందని ఈ సందర్భంగా హేమంతరావు గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి సిపిఐ అభినందనలు తెలియజేస్తుందన్నారు.కుల గణనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందించదగినదని ప్రస్తుత కుల గణన ప్రకారం ఆయా కులాలకు సంబంధించి అన్ని వర్గాలు లబ్ది పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలను కల్పించాలని సూచించారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలన్నారు. మోడీ ప్రభుత్వం జన గణన, కుల గణన అంటే ఎందుకో భయపడుతుందని ఆయన ఎద్దేవా చేశారు.భవిష్యత్తులో బిజెపి ఇందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హేమంతరావు హెచ్చరించారు.

ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసి బిక్కునాథ్ నాయక్

ఘట్ కేసర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మున్సిపల్ అధ్యక్షుడు ననావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ నాయకుడు ననావత్ బిక్కునాథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసి మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ బడ్జెట్ భారతదేశంలో అన్ని వర్గాల వారికి మేలు జరిగే విధంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ లో సామాన్యులకు పన్ను చెల్లింపు విధానంలో మేలు చేసి 7 లక్షల నుండి 12 లక్షల వరకు పన్ను మినహాయింపు చేసినట్లు ఆయన అన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలు సృష్టించుటకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మహిళలకు సబ్సిడీలు రుణాలు అందించి

మేలు జరిగే విధంగా బడ్జెట్ ఉందన్నారు. విద్యార్థులకు ఏలాంటి తాకట్టు లేకుండా ప్రతి విద్యావంతులకు మహిళలకు రెండు కోట్ల వరకు తక్కువ వడ్డీ రుణాలను అందించనుందని ఆశయన వివరించారు. అదేవిధంగా జాతీయ రహదారులు కర్మఘారాలు విమానాశ్రయాలు దేశ రక్షణ శాఖకు అభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీత వేతనంలో పెన్షన్ పన్ను చెల్లింపులు తగ్గిస్తూ బడ్జెట్ ప్రవేశం పెట్టడం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల ప్రవేశపెట్టినందుకు మోదీ కి పాలాభిషేకం చేయడం జరిగిందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అచ్చిని నరసింహ పేర్కొన్నారు. బిజెపి నాయకులు గొంగళ్ళ బాలేష్ పల్లె బిక్షపతి తౌరియా నాయక్ కిషన్ నాయక్ కనకాచారి సాయిరాజ్ రేతి వెంకటేష్ నజీర్ తరుణ్ నాయక్ కోన మల్లేష్ చాపల శ్రీను దండు శివ సాయి శ్రీనివాస్ రెడ్డి సభావట్ వెంకటేష్ వంశీ విశ్వ జాదవ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యతరగతికి ఊరట కలిగించిన కేంద్ర బడ్జెట్

రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్

మనోహరాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఫోటోలకు పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉన్నదని, ఈ బడ్జెట్ రైతులకు, పేదలకు, మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కలిగించే జనరంజక బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బిజెపి నాయకులు నత్తి మల్లేష్, మనోహరబాద్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ లు ప్రశంసించారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఓకే సారి 7లక్షల నుంచి 12 లక్షల వరకు ఇంటి అద్దెలపై వచ్చే ఆదాయం 2.40లక్షల నుంచి 6లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చి పెద్ద ఊరట ఇచ్చారని కోనియాడారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమ్మరి నరేంద్ర చారి, మాజీ సర్పంచ్ సందా ఐలయ్య, ఆంజనేయులు, నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్, కొత్తూరు మల్లేష్, బాలకృష్ణ, రాజు, ఎర్రోళ్ల కృష్ణ, నాగేందర్, తలారి రమేష్, ఏమ నాగరాజు, రఘురాం రెడ్డి, కిరణ్ కుమార్, రాజేష్ గౌడ్, దుర్గేష్, రీతిష్,నారం రాజు, సత్యనారాయణ, ప్రవీణ్ యాదవ్, వెంకటేష్ చల్ల నరేందర్, కళ్లెం యాదగిరి, వెంకటేష్, పురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కారు చీకట్లో దాతరపల్లి గ్రామం

వీధి దీపాలు లేక రాత్రుల్లో భయాందోళనకు గురవుతున్న మహిళలు

తూప్రాన్, ఫిబ్రవరి 3 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లి గ్రామానికి ప్రతి గ్రామానికి వీధి దీపాలు బిగించినట్లు మా గ్రామానికి బిగించాలని గ్రామంలోని వివిధ యువజన సంఘాల యువకులు ప్రకటన ద్వారా తెలిపారు. వీధి దీపాలను ప్రతి గ్రామంలో బిగించి నెలలు గడుస్తున్న మా గ్రామంలో వీధి దీపాలు బిగించలేదు. కారు చీకట్లు కమ్మిన గ్రామంగా ఉంటుందన్నారు. విద్యుత్తు అధికారులతో పలుమార్లు విన్నవించుకుని మొర పెట్టుకున్నా పట్టించు కోకపోగా బేఖాతార్ చేస్తూ మాట్లాడడం జరుగుతుంది. కరెంటు స్తంభాలు పాతి రెండు నెలలు కావస్తున్న వాటికి దీపాలను బిగించడం లేదు. పని నిమిత్తం వ్యవసాయ పొలాల వద్దకు మా స్త్రీలు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో వీధిలో పూర్తిగా చీకటి కమ్ముకొని ఎక్కడినుండి ఏపాము, ఏ పురుగు వచ్చి కరుస్తుందో తెలియక అయోమయ పరిస్థితిలో గ్రామంలోని మహిళలు వృద్ధులు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇకనైనా విద్యుత్ ఉన్నత అధికారులు మా గ్రామం పై దృష్టిని సారించి వీధి దీపాలు బిగించాలని గ్రామంలోని మహిళలు యువకులు, ఆవేదన వ్యక్తపరిచారు.

ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

అంబర్ పేట, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): బాగ్ అంబర్ పేట్ దుర్గాబాయి దేశ్ ముఖ్ కాలనీలోని ఓ పేకాట శిబిరంపై ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. పోలీసుల కథను వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గాబాయ్ దేశ్ ముఖ్ కాలనీలోని సిరి ఫ్రెష్ వెజిటేబుల్ మార్కెట్ సమీపంలోని బృందావన్ డే కేర్ అండ్ ప్రీస్కూల్ భవనం పై భాగంలోని ఫ్లాట్లో మంగళవారం రాత్రి కొందరు జూదం ఆడుతున్నారు. ఈ మేరకు టక్కున వెళ్ళిపోయింది. ఈ మేరకు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్ఐ నాగరాజుల ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా అక్కడ పేకాట ఆడుతున్న దిల్ సుఖ్ నగర్ ద్వారకాపురానికి చెందిన సుదర్శన్ రెడ్డి(48), కమల నగర్ కు చెందినకృష్ణారావు(40), సాయి నగర్ కు చెందిన బి.సంతోష్ (31), పోచమ్మ బాగ్ కు చెందిన ఉపేందర్(50), దిల్ సుఖ్ నగర్ కు చెందిన ఆనంద్ (45), హబ్సిగూడ కు చెందిన బి.రాజు (59)లను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి రూ.22,260 నగదును, పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం నిందితులను అంబర్ పేట పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన అంబర్ పేట పోలీసులు నిందితులను మంగళవారం కోర్టుకు రిమాండ్ చేశారు.

బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్

అంబర్ పేట, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): సమగ్ర కుటుంబ సర్వే సరిగ్గా చేయకుండా బీసీ జనాభాను తక్కువ చేసి బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో లక్షలాది కుటుంబాలను సర్వే చేయకుండానే బీసీ జనాభా పై స్పష్టత ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇంకా 16 లక్షల మంది వివరాలు సేకరించలేకపోయామని చెప్తున్న సర్కారు తుది లెక్కలను ఎలా తేల్చిందో చెప్పాలని సవాలు విసిరారు. గతంలో చేసిన సర్వేలు, అంచనాల మేరకు రాష్ట్రంలో బీసీ జనాభా 50 నుంచి 52 శాతం ఉండాలని, కాంగ్రెస్ సర్కారు కేవలం 46.2 శాతం బీసీలు ఉన్నట్లు తేల్చడం బాధాకరమని పేర్కొన్నారు. సకల జనుల సర్వేకు ఇప్పుడు చేసిన సర్వేకు బీసీ జనాభా 21 లక్షలు తగ్గిందని చెప్పారు. ఎక్కడైనా జనాభా పెరగాలే కానీ తగ్గడం ఏంటో అర్థం కావడం లేదన్నారు. బీసీల సంఖ్యను తక్కువగా చూపించి రిజర్వేషన్ శాతాన్ని కూడా తగ్గించే అవకాశముందని ఆయన మండిపడ్డారు.

వరి పంట పొలాలను సందర్శించిన ఏవో కృష్ణయ్య

బెల్లంకొండ, జనవరి 4 (నిఘా న్యూస్): మండలంలోని చంద్రాజుపాలెం న్యూ చిట్యాల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి డి.క్రిష్ణయ్య ఈ కార్యక్రమంలో క్షేత్ర సందర్శనలో భాగంగా రబి వరి పంటను సందర్శించడమైనది. వరిలో అగ్గి తెగులు మచ్చలు, కాండం తొలుసు పురుగు గమనించడమైనది. అగ్గి తెగులు నివారణగాను ట్రైసైక్లోజోల్ 120 గ్రాములు ఎకరాకు చొప్పున పైరుపై పిచికారి చేసుకోవాలని సూచించినారు. కాండము తొలుసు పురుగు ఉనికి, ఉధృతి తెలుసుకొనుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు పెట్టి రోజుకు 8 తల్లి రెక్కల పురుగులు బుట్టలో పడినట్లు గమనించినచో ఆర్థిక నష్ట పరిమితి దాటినట్లుగా గుర్తించి నివారణకు ఫ్లూబెండమైడ్ 40 మి. లీ. లేదా, క్లోరాంట్రనిలిప్రోలు 60 మి లీ ఎకరాకు చొప్పున పైపాటుగా పిచికారీ చేయటం లేదా కార్బోఫ్యూరాను 3 జి గుళికలు ఎకరాకు 10 కేజీలు చొప్పున 20 కేజీల ఇసుకతో కలిపి మడిలో చిలప నీరు ఉంచి ఎద చల్లుకోవాలని తదుపరి 48 గంటలు నీరు నిలుపుదల చేయుట వలన కాండం తొలుసు పురుగును సమర్థవంతంగా నివారించుకోవచ్చని సూచించారు. కంది పంటలో కాయ ఈగ నివారణకు ప్రొఫెనోఫాస్ 400 మి. లీ. లేదా అలాంటో 160 మి.లీ.ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని, చౌడు భూముల్లో వరి సాగుకు ముందు జీలుగ సాగు చేసి భూమిలో కలియ

దున్నినచో చౌడు శాతం తగ్గి పంట దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపినారు. నత్రజని, బాస్వరం,పొటాష్ ఎరువులు వాడకంలో సమతుల్యత పాటించి చీడ,పీడ ల ఉధృతి తగ్గించుటతో పాటు నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. కంది పంట దిగుబడులు కనీస మద్దతు ధరకు అమ్మదలచిన రైతులు గ్రామ స్థాయిలోని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది రజని, ఆశాబి ఓర్సు రాంబాబు, ఏసురత్నం తదితర రైతులు పాల్గొన్నారు.

వెనుకబడిన జిల్లాల్లో..

ఫలితాల మెరుగుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటోంది

- గత ఐదేళ్లుగా ఎన్ని జిల్లాలు గుర్తించారు. విద్యార్థుల అభివృద్ధికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలేంటి
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం

ఖమ్మం, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): దేశంలో విద్యాపరంగా వెనుకబడిన జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, అక్కడ విద్యాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం లోక్ సభలో ప్రశ్నించారు. ఇంకా గత ఐదేళ్ల కాలంలో విద్యాపరంగా వెనుకబడిన ఎన్ని జిల్లాలను గుర్తించారని, తాజా జనాభా లెక్కల ప్రకారం ఆయా జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ నిష్పత్తి ఏ విధంగా ఉందని ఎంపీ ప్రశ్నలు సంధించారు. దీనికి కేంద్ర విద్య,నైపుణ్యాభివృద్ధి శాఖల సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. విద్యాపరంగా వెనుకబడిన జిల్లాలు దేశవ్యాప్తంగా 112 ఉన్నాయని అందులో తెలంగాణ నుంచి మూడు జిల్లాలు ఆసిఫాబాద్, భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం కలవని తెలిపారు.విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా, విభిన్న విద్యాసామర్థ్యాలు పెంపొందించేలా 2018లో నీతి ఆయోగ్ ద్వారా కార్యక్రమాలు చేపట్టామని, 2020 నుంచి సమగ్ర శిక్షా పథకం అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ పథకం ద్వారా 1,182 రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటిల్లో నాణ్యతను పెంపొందించేందుకు 194 హాస్టళ్లకు రూ. 476.16 కోట్లు ఆమోదించినట్లు తెలిపారు.ఎస్సీ, ఎస్టి, ఓబీసీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాల బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలైన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా(కీజీబీవీ)లు ప్రవేశపెట్టినట్లు వివరించారు.దేశవ్యాప్తంగా 5,133 కీజీబీవీ పాఠశాలల్లో ప్రస్తుతం 1.93 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు, 1.83 లక్షల ఎస్టి, 46,858 మంది పేద పిల్లలు, 2.59 లక్షల ఓబీసీ, 28,761 మంది ముస్లిం విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు.ఇంకా రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం నేషనల్ మీన్స్, కం మెరిట్ స్కాలర్షిప్ పథకం అమలు చేస్తున్నామని ఎంపికైన వారికి ఏడాదికి రూ.12 వేల కోట్లు మంజూరు చేసి విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కేంద్రమంత్రి వివరించారు.

తుమ్మలగుంటలో వైభవంగా రథసప్తమి వేడుకలు

సప్త వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం

తిరుపతి రూరల్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): తుమ్మలగుంటలో రథసప్తమి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. తిరుపతి నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా రథ సప్తమి రోజున ఒకే రోజు ఉదయం నుంచి రాత్రి వరకు సప్త వాహనాల్లో భక్తులకు స్వామి వారు కనువిందు చేయనుండడంతో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. మంగళవారం ఉదయం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగారు. ప్రధాన ఆలయంలోని మూలమూర్తికి ప్రత్యేక అలంకరణ, దైనందిన పూజాదికాలు నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణలు, కర్పూర హారతుల నడుమ స్వామి వారి వాహన సేవలు కన్నుల పండువుగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు వాహన సేవల్లో పాల్గొని స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. సప్త వాహనాలపై కల్యాణ వెంకన్న విహారం ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు సూర్యప్రభ వాహనంపై స్వామి వారు భక్తులను

కటాక్షించారు. ఆ తరువాత చిన్నశేష వాహనం,గరుడ వాహనం, హనుమంత వాహనాలపై విహరించిన స్వామి వారు భక్తులకు అభయహస్తంతో ఆశీస్సులు అందించారు. అనంతరం శ్రీవారి ఆలయ పుష్కరణిలో వైఖానస ఆగమోక్తంగా చక్రతాళ్వార్ కు తిరుమంజనం నిర్వహించి చక్రస్నానం ఆచరించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి స్వామి వారు కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, చంద్రప్రభ వాహనాలపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. రథసప్తమి పర్వదినాన సూర్యప్రభ వాహన సేవ తరువాత జరిగిన పుష్కరణిలో సాగిన చక్రస్నానంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ ను నివారించవచ్చు

ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్

చంద్రగిరి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో క్యాన్సర్ని నివారించవచ్చునని చంద్రగిరి గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యుగంధర్ అన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సునీత శ్రీగిరి ఆదేశాల మేరకు మంగళవారం చంద్రిగిరి గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రం నందు, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే లక్ష్యం ఎన్నో కథలు"అనేది ఈ సంవత్సరం నినాదం అని చెప్పారు. జీవనశైలి మార్పులు, రెగ్యులర్ చెకప్లు, ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం గురించి కొంచెం అవగాహన ఉంటే క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించు కోవచ్చని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మరణాలలో 40 శాతం నివారించవచ్చని, క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, దాని నివారణను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తిస్తే, సమర్థవంతమైన చికిత్స ద్వారా నయం చేయవచ్చని, వాస్తవానికి, ప్రమాద కారకాలను నివారించడం,నివారణ వ్యూహాలను అమలు చేయడం ద్వారా ప్రస్తుతం 30-50 శాతం క్యాన్సర్లను నివారించవచ్చని, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం వీటన్నింటి గురించి అవగాహన పెంచుతుందన్నారు. డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన బరువును ఉంచుకోవడం, పొగాకుకు దూరంగా ఉండటం, ఆల్కహాల్ను పరిమితం చేయడం, చర్మాన్ని రక్షించు కోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించు కోవచ్చని తెలిపారు. తధనంతరం డాక్టర్ రేవతి మరియు డాక్టర్ సౌమ్య ప్రియ పొగాకు వాడకండని పండ్లు, కూరగాయలు పుష్కలంగా తినండని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నీస్ తో బాటు హెల్త్ ఎడ్యుకేటర్ టాటాబాయి,రుయా నర్సింగ్ కాలేజ్ నర్సింగ్ ట్యూటర్ చిట్టెమ్మ, స్టాఫ్ నర్స్ దేవిక, సూపర్ వేజర్, నారాయణ రాజు మరియు ఆరోగ్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

చింతూరు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కూనవరం మండలం, కొండాయి గూడెం గ్రామానికి చెందిన శ్రీమతి మాడకం సింగరమ్మ గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నారులి గత సెప్టంబరు-2024 లో భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రిలో స్కానింగ్ చేయ్యడం జరిగింది, స్కానింగ్ రిపోర్టులో (ఓవరియన్ సిస్ట్) 2.700 కేజీల గడ్డ ఉన్నది అని డాక్టర్స్ చెప్పారు. ఆ ఆపరేషన్ చెయ్యాలంటే వేల రూపాయల ఖర్చు అవుతుందని చెప్పారు. అంత ఆర్థిక స్తోమత లేక అల్లాడుతున్న సమయంలో చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ ఆపరేషన్ చేస్తారని చెప్పడంతో చింతూరు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డిని సంప్రదించారు. డాక్టర్ వారికి అరోగ్య పరీక్షలు చేయించి రిపోర్ట్స్ చూసి వారికి ఎన్టీఆర్ అరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ చెపిస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు మంగళవారం ఎన్టీఆర్ అరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి 2.700 కేజీల గడ్డ ను తొలగించారు. సింగారమ్మ కుటుంబ సభ్యులు డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ రమణారావు లకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్. కోటిరెడ్డి, డాక్టర్ రమణారావు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా మల్లన్న గడ్డ ఎల్లమ్మ దేవి కళ్యాణం

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటి పరిధి సిద్ధాంతి మల్లన్న గడ్డ ఎల్లమ్మ దేవి కళ్యాణ మహోత్సవంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం దేవాలయ ప్రాంతంలో దేవాలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు భక్తులకు బోనాలు చేసుకునేందుకు నీట సౌకర్యం సరిపడా లేకపోవడంతో తోకల శ్రీనివాస్ రెడ్డి,ఆయన సొంత నిధులతో బోర్ వేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని కోరుకోవడం జరిగింది. బోర్ వేయించినందుకు దేవాలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రేమ్ రాజ్,కోలన్ ప్రదీప్ రెడ్డి,బతుకు శ్రీనివాస్ యాదవ్, వంశీ యాదవ్, వేమారెడ్డి, కుమార్ యాదవ్, కమలమ్మ,రాజు రెడ్డి,వినయ్, వెంకటేష్, యాదవ్, స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

జ్ఞానామృతం కోసం నిరంతరం శోధించాలి

శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ అనుగ్రహ భాషణం

ఇండస్ మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థుల సూర్య నమస్కారాలు

కర్నూలు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): విద్య అంటే కేవలం ఉపాధి కోసమే కాకుండా, సమాజహితానికి ఉపయోగపడే జ్ఞాన సముపార్జన చేయాలని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇండస్-మాంటిస్సోరి పాఠశాలల క్రీడా ప్రాంగణంలో దాదాపు మూడు వేల మంది విద్యార్థులతో సామూహిక నమస్కారములు అత్యంత శ్రద్ధా భక్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ్య స్వామీజీ విద్యార్థులకు అవసరమైన అనేక విషయాలను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి -ఇండస్ పాఠశాలల కరెస్పాండెంట్ కె.ఎన్.వి. రాజశేఖర్, మాంటే-మైన్స్ ఇంటర్నేషనల్ పాఠశాలల కరెస్పాండెంట్ డాక్టర్ కె.ఎన్.వి.గాయిని రాజశేఖర్, ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి విల్సన్, ఇండస్ కార్య నిర్వాహక అధ్యక్షులు విల్సన్ అగస్టిన్, ప్రధానోపాధ్యాయిని కిరణ్మయి, సి.బి.ఎస్.సి. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, యోగా మాస్టర్ పి. శ్రీనివాసులు, గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, పాలాది సుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన పరేడ్ కు తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరైన కోకాపేట్ ఎంజిఐటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని, తిలక్ నగర్‌కు చెందిన నేహాశ్రీని సోమవారం రాత్రి రాజభవన్ లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అభినందించి అవార్డును అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ముర్ము ఇండ్లలో నేహా శ్రీ కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి అందరి మన్ననలు అందుకున్నారు.

– హైదరాబాద్, ఫిబ్రవరి 4(నిఘా న్యూస్):

యువ క్రికెటర్ త్రిషకు ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం

శంషాబాద్, జనవరి 4 (నిఘా న్యూస్): అండర్ -19 టీ20 వరల్డ్ కప్ స్టార్ క్రికెటర్ త్రిషకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్ సీఏ) ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికారు. త్రిషాతో పాటు మరో హైదరాబాదీ క్రికెటర్ ధ్రుతి, టీమిండియా హెడ్ కోచ్ నుసీన్, ట్రైనర్ షాలినిని జగన్ మోహన్ రావు సత్కరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ త్రిషాను ఆదర్శంగా తీసుకొని మరింత మంది మహిళా క్రికెటర్లు తెలంగాణ నుంచి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా త్రిష మీడియాతో మాట్లాడుతూ జీవితంలో తాను ఒక్కో మెట్టు ఎక్కి ఈ స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందన్నారు. తాము పడిన కష్టానికి సరైన ప్రతిఫలం లభించినట్లుగా భావిస్తున్నానని పేర్కొ న్నారు. రాబోయే రోజుల్లో మరింతగా శ్రమించి ఉమెన్స్ సీనియర్ టీమ్ లో చోటు సాధిండమే లక్ష్యంగా పెట్టుకుంటానని అన్నారు. వరల్డ్ కప్ ఫైనల్లో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో ఎలాంటి ఒత్తిడికి గురి కాలేదని సహజ శైలిలోనే ఆడానని చెప్పుకొచ్చారు. తన ప్రతి విజయం వెనుక కుంటుబ సభ్యులు, బంధువుల ప్రోత్సాహం ఎంతగానో ఉంద న్నారు. ముఖ్యంగా తన తండ్రి కృషి ఎన్నటికీ మరువలేనని భావోద్వేగానికి లోనయ్యారు

రుణం ఇప్పిస్తామని 32వేలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన ఘట్కేసర్ పోలీసులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): లోను పేరుతో 32 వేల యాభై రూపాయలను దోచుకున్న సైబర్ నేరస్తులు. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘనపురం గ్రామానికి చెందిన రాచకొండ మహేందర్ వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్కేసర్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన రాచకొండ మహేందర్ గత నెల 26వ తారీఖున గుర్తు తెలియని నెంబర్ నుండి ఒక లింకు రాగా, లోను సంబంధించిన ఫారమని దాన్ని ఫిల్ చేశాడు. ఆ మరుసటి రోజు మరల అతనికి ఇంకో ఫోన్ నెంబర్ నుండి కాల్ రాగా తను లిఫ్ట్ చేసి మాట్లాడారు. దీంతో సైబర్ నేరగాళ్లు మాట్లాడుతూ మీకు లోన్ సాంక్షన్ అయిందని పిడిఎఫ్ పంపి అందుకు జిఎస్టి, పేపర్ వర్క్, ఐటిఆర్ అని చెప్పి మొత్తం 32వేల 50 రూపాయలు కట్టమనగా తను గూగుల్ పే నుండి నెట్ బ్యాంకింగ్ నుండి పైన తెలిపిన వ్యక్తులకు పంపినాడు. ఆ తర్వాత వారు తన కాల్స్‌కు రెస్పాండ్ కాకపోవడముతో సైబర్ క్రైమ్ జరిగిందని తెలుసుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరించారు.

జిహెచ్ఎంసిలో... పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో..

ప్రైవేట్ వ్యక్తుల విధులు

- లక్షల్లో జీతం తీసుకుంటున్న వారిపై నిఘా కరువు
- వేలల్లో జీతం తీసుకుంటున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది
- మూడుసార్లు హాజరు తీసుకుంటున్న వైనం
- జిహెచ్ఎంసిలో కామాటి, జవాన్ల ఇష్టారాజ్యం

అంబర్‌పేట, ఫిబ్రవరి 4(నిఘా న్యూస్): జిహెచ్ ఎంసి పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ లక్షల్లో జీతాలు తీసుకుంటున్న జవాన్లు, కామాటీలపై ఉన్నతాధికారుల నిఘా కరువైందని ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఇదే విభాగంలో సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా, పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఫేస్ యాప్ అటెండెన్స్ ద్వారా మూడుసార్లు హాజరు తీసుకుంటూ పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు పర్మినెంట్ ఉద్యోగులను పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తుంది. ప్రస్తుతం జిహెచ్ఎంసి అంబర్‌పేట సర్కిల్-16 పరిధిలో 20మంది వరకు జవాన్లు 25 మంది వరకు కామాటీలు పర్మినెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో కొంతమంది పదవి విరమణ పొందినప్పటికీ చాలామంది పనిచేస్తూ ఉన్నారు. పర్మినెంట్ ఉద్యోగులైన వీరు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహిస్తూ తమకు కేటాయించిన ఏరియాలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదేవిధంగా జవాన్లు పారిశుద్ధ్య పనులను, ట్రేడ్ లైసెన్స్ లా జారీని పర్యవేక్షిస్తూ, ఫుట్ పాత్ ఆక్రమణాలపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే వీరిపై ఉన్నతాధికారుల నిఘా లేక పోవడంతో సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న కొంతమంది జవాన్లు, కామాటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా లక్షల్లో జీతభత్యాలు తీసుకునే జవాన్లు, కామాటీలకు బయోమెట్రిక్ హాజరు నిబంధన లేక పోవడంతో విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జవాన్లు,కామాటీలు తమకు ఇష్టం వచ్చినప్పుడు విధులకు రావడం, చెప్పా పెట్టకుండా ఇండ్లకు వెళ్లిపోవడం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది కామాటీలు తమ సానంలో 15వేలకు ప్రైవేట్ వ్యక్తులను పెట్టి వ్యక్తిగత పనులను చేసుకుంటూ ప్రభుత్వం నుంచి జీతభత్యాలు దండుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అలాగే పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులైన గుజ్జర్ల నుంచి కూడా ప్రతి నెల జవాన్లకు భారీగా డబ్బులు ముడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఎన్ఫోర్స్మెంట్ వాహనంపై విధులు నిర్వహించే జవాన్లపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏరియాలో ఫుట్ పాత్ లపై కొనసాగే వ్యాపార సంస్థల నుండి వీరికి ప్రతినెల మామూళ్లు అందుతున్నట్లు తెలిసింది.

కులగణన లెక్కలు బోగస్ అని తేల్చిన తీన్మార్ మల్లన్న

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

కరీంనగర్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన సర్వే చేపట్టామని, దేశానికే రోల్ మోడల్ గా కుల సర్వే నిలుస్తుందని ముఖ్యమంత్రి ,మంత్రులు ప్రగల్భాలు పలుకుతుంటే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుల గణన సర్వే పెద్ద బోగస్ అని లెక్కలతో సహా చూపెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని, దీనిబట్టి చూస్తే కాంగ్రెస్ 150కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేసి ఏం సాధించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్. ప్రశ్నించారు. మంగళవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ 150కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కూడా సరైన రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వం రాబట్టు కోలేక పోయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన బీసీ లెక్కలకు , నేడు కాంగ్రెస్ చెబుతున్న బీసీ లెక్కలకు తేడా ఉన్నట్టు , దాదాపు 21 లక్షల బీసీలు తగ్గారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కులాల సర్వే కోసం 150కోట్ల ప్రజాధనాన్ని కాంగ్రెస్ వృధా చేసిందని, ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు సర్వేను తిరస్కరించారన్నారు. ప్రధానంగా కుల గణన సర్వే సమయంలో అనుచిత ప్రశ్నల అవసరాన్ని ప్రశ్నిస్తూ ప్రజలు సర్వేలో పాల్గొనడానికి నిరాకరించారన్నారు. ప్రభుత్వ సర్వే కంటే, ఓటర్లను తారుమారు చేయడానికి, కాంగ్రెస్ నెరవేర్చని వాగ్దానాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన రాజకీయ స్టంట్ అని ఆయన ఆరోపించారు. కులగనన సర్వే సఫలమైన విధానం కాదని విఫలమైన విధానమన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం తేల్చిన లెక్క ప్రకారం అయినా 50 శాతం పైగా బీసీలు ఉన్నందున, కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రాబోయే ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఖచ్చితంగా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు రథసప్తమి సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారు సూర్యప్రభ చప్పర వాహనాలపై నగరోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

– శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్):

ఘనంగా ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం

ఆంకాలజీ ప్రొఫెసర్లకు ద బెస్ట్ ఆంకాలజిస్ట్-25' అవార్డుల ప్రధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినాన్ని పురస్కరించుకుని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కోటిలోని యూనివర్సిటీ దర్బార్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వీరనారి చాకలి అయిలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యా ధనంజయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కేర్ హాస్పిటల్ హైటెక్ సిటీ డైరెక్టర్ అసోసియేట్ క్లినికల్, సీనియర్ ఆంకాలజిస్ట్ ప్రొ.డా.గీత నాగశ్రీ, ఎం.ఎన్.జే గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రొ.డా.బి.ఉమాకాంత్ గౌడ్, ఎంఎన్జే ప్రొ.డా.జి.జోసఫ్ బెంజిమెన్, జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి కౌన్సిల్ అడ్వైజర్ డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, టీసీసీ అధ్యక్షులు డా.రాజనారాయన్ ముదిరాజ్, సెక్రెటరీ జనరల్ డా.కేపీ. హేమంత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. నగరంలో క్యాన్సర్ నివారణకు కృషి చేస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్ డా.గీతా నాగశ్రీ, ప్రొ.డా.బి.ఉమా కాంత్ గౌడ్, ప్రొ.డా.జి.జోసఫ్ బెంజిమెన్ లకు 'ద బెస్ట్ ఆంకాలజిస్ట్-25' అవార్డును ప్రొ.సూర్య ధనంజయ్ ఘనంగా సన్మానించి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.కృష్ణాజీ రావు, డా.దేవేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.యాదయ్య, ప్రముఖ వ్యాఖ్యాత వచన ప్రియా పాటిల్, జి.నవీన్ కుమార్, బత్తుల హేమంత్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే రాష్ట్రానికి కేంద్రం నిధులు

ఢిల్లీలో మంత్రి నారా లోకేష్‌తో సమావేశమైన టీడీపీ ఎంపీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు రాబట్టాలని, ఐక్యత ఉండటం వల్లే విశాఖ స్టీల్‌ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీ, బైరెడ్డి శబరి, బీజేపీ నేతలు మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీలు కలిసి కట్టుగా పనిచేయడం వల్ల తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రాబట్టగలిగామని, ఇంకా ఎక్కువ నిధులు తెచ్చేలా పనిచేద్దాం అన్నారు.

తిరుపతి డిప్యూటీ మేయర్ టిడిపి కైవసం

తిరుపతి, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఎన్నికలలో విజయం సాధించినందుకు కృషిచేసిన రెవిన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్ చార్జీ అనగాని సత్య ప్రసాద్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే నాని తిరుపతి టిడిపి ఇన్ చార్జీ మన్నూరు సుగుణమ్మ ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం తిరుపతి పట్టణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ప్రజలు తిరుపతి డిప్యూటీ మేయర్ పదవిని తెలిపారు. భవిష్యత్తులో టిడిపి పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్న సర్పంచి, ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో కూడా టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉండమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అనడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా లోకేష్ రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలే నిదర్శనం అన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళికి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబుకు టిడిపి తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జీ సుగుణమ్మ ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణం నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గీతంలో త్యాగరాజ ఆరాధన వేడుకలు

సైబర్ బెదిరింపులకు నో చెప్పండి, వీధి నాటక ప్రదర్శన

పటాన్‌చెరు, ఫిబ్రవరి 4 (నిఘా న్యూస్): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో మంగళవారం ప్రముఖ పురాణ స్వరకర్త త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని కళలు, ప్రదర్శనా కళల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంగీతం, నృత్యం ద్వారా త్యాగరాజ వైభవం, త్యాగరాజ కృతులు, అనుభూతి, శైలి, ఔన్నత్యాలను మరోసారి మనసం చేసుకుని, ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలో గాయకులు డాక్టర్ నిర్మల్ హరీష్, మృదురవళి దర్భల త్యాగరాజ కీర్తనలతో సహా ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. డాక్టర్ వై.లలిత సింధూరి, పీబీ వైష్ణవిలు కూచిపూడి, అంజు అరవింద్ భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో త్యాగరాజుకు నివాళులర్పించారు. కాగా, చంద్రకాంత్ మృదంగంపై, మహావాది వాసు విశ్వనాథ్ శాస్త్రి వయోలిన్‌తో వారికి సహకారం అందించారు. తొలుత, ఈ కార్యక్రమం గాంధీ కూడలి నుంచి ఉత్సాహభరితమైన పల్లకీ సేవతో ప్రారంభమై, నామ సంకీర్తన స్ఫూర్తిని చాటిచెప్పింది. భక్తులు సంగీతం ద్వారా తమ భక్తిని వ్యక్తపరిచే సంప్రదాయం, వారి కళకు గుర్తింపుగా వివిధ రూపాలలో సహకారం, మద్దతు పొందుతారు. ఈ ఆచారం త్యాగరాజ వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన ఆయన దివ్య నామ సంకీర్తనలు,ఉత్సవ సంప్రదాయాలతో గౌరవించబడ్డాయి. త్యాగరాజ వైభవం సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని అందంగా మిళితం చేసి,భారతదేశపు గొప్ప సంగీత సాధువులలో ఒకరికి గీతం ఆత్మీయ నివాళి అర్పించింది. సైబర్ బెదింపులను ఎదుర్కోవడానికి, సైబర్ నేరాల గురించి సమాజానికి అవగాహన కల్పించడానికి ఒక సృజనాత్మక ప్రయత్నం, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం చేసింది. 'సే నో టు సైబర్ బుల్లియింగ్' పేరిట వీధి నాటకాన్ని జే-బ్లాక్ ముందు, ప్రధాన ద్వారం ఎదుటి రోడ్డు మీద ప్రదర్శించారు. ఆన్ లైన్ భద్రత గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న పలువురు విద్యార్థులను ఆకర్షించింది. సైబర్ నేరాన్ని గుర్తించడానికి,నిరోధించడానికి ఆచరణాత్మక దశలను ఈ నాటకం ప్రదర్శించి, అప్రమత్తత, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఏదైనా సైబర్ బెదిరింపు సంఘటలు జరిగితే, వాటిని ప్రత్యేక హాట్ లైన్ 1930కు ఫిర్యాదు చేయడం, లేదా cybercrime.gov.in ని సందర్శించడం ద్వారా రక్షణ లేదా ఉపశమనం పొందవచ్చని ఆ నాటకం ద్వారా ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన విద్యార్థి ప్రతినిధి అఫ్రీన్ మాట్లాడుతూ 'డిజిటల్ యుగంలో తమను తాము రక్షించుకోవడానికి విద్యార్థులకు జ్ఞానం, సాధనాలతో సాధికారత కల్పించడమే మా లక్ష్యం. సురక్షితమైన ఆన్ లైన్ సంఘాన్ని సృష్టించడానికి ఈ వీధి నాటకం మా చొరవలలో ఒకటి అని పేర్కొన్నారు. ఈ చొరవ విద్యార్థులు తమ చదువులో రాణించడమే కాకుండా, సమాచారం ఉన్న, చురుకైన పౌరులుగా మారేలా చేయడంతో పాటు, విద్యా నైపుణ్యాన్ని వాస్తవ ప్రపంచ సమస్యలతో అనుసంధానించడంలో గీతం నిబద్ధతను చాటి చెబుతోంది.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com